ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 జనగామ
ఆదివారం 6 జూలై 2025

ట్రిపుల్ ఐటీకి 49 మంది ఎంపిక: కలెక్టర్

జనగామ కల్చరల్, జూలై 5(ఆంధ్రజ్యోతి): బాసర ట్రిపుల్ ఐటీకి జిల్లా నుంచి 49 మంది ఎంపిక కాగా, వారిని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అభినందించారు. శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ ట్రిపుల్ ఐటీ ఆరు సంవత్సరాల కోర్సుకు జిల్లాకు చెందిన 49మంది విద్యార్థులు ఎంపిక కావడంతో జిల్లా కీర్తి పెరిగిందన్నారు. జాబితాలో కొడకండ్ల మండలం నుంచి 15మంది, జఫర్‌గఢ్ నుంచి 10, స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి 5, లింగాల ఘణపురం, చిలుపూరు, జనగామ, బచ్చన్నపేట మండలాల నుంచి ముగ్గురు చొప్పున, దేవరుప్పుల, పాలకుర్తి నుంచి ఇద్దరు చొప్పున, నర్మెట, తరిగొప్పుల, రఘునాథపల్లి నుంచి ఒకరు చొప్పున మొత్తం 49 మంది ఎంపికయ్యారన్నారు. రాబోయే రోజుల్లో మరింత మంది విద్యార్థులు ఎంపిక కావాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. ట్రిపుల్‌ఐటీకి ఎంపికైన విద్యార్థులను ప్రోత్సహించిన హెచ్ఎంలను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను డీఈవో డి.భోజన్న అభినందించారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినచర్యలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


జనగామ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లు, పోలీసులను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అనుమతికి మించి ఇసుక రవాణా చేస్తున్నారంటూ ఆంధ్రజ్యోతి దినపత్రికలో శనివారం ప్రచురితమైన 'ఇసుక.. మస్కా' కథనానికి కలెక్టర్ స్పందించారు. డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో మాట్లాడి రాత్రి, పగటి వేళల్లో పెట్రోలింగ్ పెంచాలని సూచించారు. అలాగే ఇసుక రవాణాపై తహసీల్దార్లు నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ఆదేశించారు.

మొబైల్ మేనియా!



స్మార్ట్ ఫోన్ లేని ఇల్లు లేదు. ప్రతీ కుటుంబంలో నాలుగేసి ఫోన్లు, ఒక్కోదాంట్లో రెండేసి సిమ్ కార్డులు, వైఫై సౌకర్యంతో పాటు డిజిటల్ స్మార్ట్ టీవీలు, కంప్యూటర్, ల్యాప్ టాప్ వంటి ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం పెరిగిపోయింది. దీంతో ఇంట్లో ఉండే పిల్లలు క్రమంగా స్మార్ట్ ఫోన్లకు బానిసలవుతున్నారు. తినేటప్పుడు, హోమ్‌వర్క్ చేసేటప్పుడు ఫోన్ చూడాల్సిందే. బంధువుల ఇళ్లలో శుభకార్యాలకు హాజరైన సందర్భాల్లోనూ ఎవరినీ పట్టించుకోకుండా సెల్‌ఫోన్‌తో ఒంటరిగా గడిపే పిల్లలు చాలా మంది కనిపిస్తున్నారు. వీడియోలు, రీల్స్ కనిపిస్తే తప్ప అన్నం ముద్ద దిగనంత వ్యసనంగా మారిపోయింది. దాదాపు అందరి ఇళ్లలోనూ ఇదే సమస్య. ఈ అలవాటు ఎలా మాన్పించాలో తెలియక తల్లిదండ్రులు తల పట్టుకుంటున్నారు. పిల్లలపై సెల్‌ఫోన్ ప్రభావంపై శనివారం ఆంధ్రజ్యోతి నిర్వహించిన సర్వేలో ఆందోళన కలిగించే నిజాలు వెల్లడయ్యాయి. సెల్ బానిసత్వం గ్రామీణ ప్రాంతాల కన్నా పట్టణాల్లో తీవ్రంగా ఉన్నట్టు సర్వేలో తేలింది.

- ఆంధ్రజ్యోతి, హనుమకొండ



సెల్‌ఫోన్లకు కట్టు బానిసలుగా మారుతున్న పిల్లలు

- ఉదయం లేచింది మొదలు నిద్రించే వరకు సెల్‌ఫోనే లోకం
- పట్టణ ప్రాంతాల్లో ఈ జాడ్యం మరీ అధికం
- ఏడాది వయస్సున్న పిల్లలకూ అదే ఆకర్షణ
- మైదానంలో బదులు స్ర్కీన్‌పైనే ఆటలు
- సెల్ మోజులో ఒంటరితనానికి అలవాటు
- కాలు కదపకపోతుండటంతో పెరుగుతున్న ఊబకాయం
- మానసిక, శారీరక వికాసం పైనా ప్రతికూల ప్రభావాలు
- ఆంధ్రజ్యోతి సర్వేలో వెల్లడైన దిగ్ర్భాంతి గొలిపే నిజాలు



7

తల్లిదండ్రుల నుంచే మొదలు కావాలి...



5 నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలు ఎక్కువ సేపు ఫోన్ పట్టుకోవడం వల్ల కండరాల నొప్పులు వస్తాయి. మెడనొప్పి వచ్చే అవకాశం ఉంది. సెల్‌ఫోన్‌లో నిమగ్నమై ఉండడం వల్ల పిల్లలకు టైమ్ సెన్స్‌లేకుండా పోతుంది. సరైన సమయంలో భోజనం చేయకపోవడం, సకాలంలో నిద్రపోకపోవడం వల్ల దాని ప్రభావం శరీరంపై పడుతుంది. మానసిక ఒత్తిడి వల్ల పిల్లల్లో కోపం, చికాకు, ఆందోళనలు ఎక్కువగా కలుగతాయి. అగ్రెసివ్‌గా వ్యవహరిస్తుండడం కనిపిస్తుంది. సెల్‌పోన్ స్ర్కీన్‌కు పిల్లలు ఎక్కువ సేపు అతుక్కుపోవడం వల్ల ఎదుటివారిని సూటిగా చూడకపోవడం, వారితో మాట్లాడకపోవడం, ఒంటరిగా ఉండేందుకు ప్రయత్నించడం కనిపిస్తుంది. మనుషులకు దూరంగా ఉండడం వల్ల సామాజిక సంబంధాలు బలంగా ఉండవు. మార్పు తల్లిదండ్రుల నుంచే మొదలుకావాలి. వారు ఫోన్ వాడడం తగ్గించుకోవాలి. సెల్‌ఫోన్లకు పిల్లలను దూరంగా ఉంచడం ఒక సామాజిక బాధ్యతగా తల్లిదండ్రులు, టీచర్లు గుర్తించాలి.

- డాక్టర్ మన్‌మోహన్ రాజు, మానసిక వైద్యుడు, హనుమకొండ

తప్పనిసరిగా ఓటు హక్కు కలిగి ఉండాలి

-అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్



పాలకుర్తి బీఎల్‌వో శిక్షణలో మాట్లాడుతున్న రోహిత్‌సింగ్

పాలకుర్తి, జూలై 5(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో 18 ఏళ్ల నిండిన ప్రతీ పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కు కలిగి ఉండేలా బీఎల్‌వోలు ఆ దిశగా చైతన్యం చేయాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బీఎల్‌వోల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోహిత్‌సింగ్ హాజరై మాట్లాడారు. ఓటరు నమోదు ఎలా చేయాలని, డబుల్ ఓటరుగా ఉంటే ఎట్లా తొలగించాలని పలు సూచనలు చేశారు. ప్రతి బీఎల్‌వో చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. కొత్త ఓటర్లను కూడా నమోదు చేసుకునేలా గ్రామాల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం బీఎల్‌వోలపై ఉందన్నారు. సమావేశంలో తహసీల్దార్ నాగేశ్వరచారి, నాయబ్ తహసీల్దార్ వేణుగోపాల్‌రెడ్డి, ఆర్ఐ రాకేష్ ఉన్నారు.

ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్



గోదాంను పరిశీలిస్తున్న కలెక్టర్

జనగామ రూరల్, జూలై 5(ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లోని ఈవీఎం గోదాంను కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం పరిశీలించారు. అనంతరం భద్రత నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పనితీరు, నియంత్రణ పద్ధతులను పరిశీలించారు. భద్రత ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హుస్సేన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ కల్చరల్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మామూనూరులోని జవహర్ నవోదయ విద్యాలయం (జేఎన్‌వీ)లో ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జేఎన్‌వీ ప్రిన్సిపాల్ బి.పూర్ణిమ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 29 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులకు డిసెంబరు 13న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారన్నారు. వివరాలకు 91107 82213 నంబరులో సంప్రదించాలన్నారు.

తొలి ఏకాదశి శుభాకాంక్షలు
శ్రీరామ్ రవి గారు ఎం.ఏ.జోతిష్యం పి.జి. డిప్లమా జోతిష్యం
ఇ.నెం. 17-5-170/2, కరీమాబాద్, వాటర్ ట్యాంక్ దగ్గర, వరంగల్
వాస్తు ప్లానర్, వాస్తు ప్రశ్న జ్యోతిష్యం, గణితం, చూసేవారు, ఇండ్లకు ముగ్గులు పోయువారు, పథకం వేయువారు, జన్మనామము చూసి వ్రాయువారు.
ప్రతి ఆదివారం ఇంటి వద్ద ప్రశ్న చూడబడును.
సెల్ : 9553370722, 9493673246

రెడ్డి బాలికల ఉచిత హాస్టల్‌కు ప్రవేశాల
ప్రకటన
రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలికల హాస్టల్ లో ఇంటర్ ఆపై చదువుకునే బాలికల ఉచిత ప్రవేశాలకై దరఖాస్తులను ఈనెల జులై 17వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలి.
ఈ నెల 20వ తేది ఆదివారం ఉదయం 10 గం॥ నిర్వహించే ఇంటర్వ్యూకు బాలికతో పాటు తండ్రి లేదా సంరక్షకుడు ఎవరైనా ఒకరు తప్పనిసరిగా హాజరు కావాలి. దరఖాస్తులకు ఇ. నెం. 2-7-965 కనకదుర్గ కాలని రోడ్ నెంబర్ 1 వద్ద హాస్టల్ వార్డెన్ సెల్ నెంబర్: 9676649811 లో సంప్రదించగలరు.
మాదిరెడ్డి రవిందర్ రెడ్డి, అధ్యక్షులు
చాడ సునిల్ రెడ్డి, కార్యదర్శి
రెడ్డి సంక్షేమ సంఘం, వరంగల్

ఫ్రైడే, డ్రైడేను పకడ్బందీగా చేపట్టాలి

- అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న పింకేష్ కుమార్

జనగామ రూరల్, జూలై 5(ఆంధ్రజ్యోతి): ఫ్రైడే, డ్రైడేను పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సూచించారు. శనివారం మంత్రి సీతక్క, హైదరాబాద్ ఉన్నతాధికారులతో కలిసి జిల్లాలోని స్వచ్ఛదనం-పచ్చదనంపై చేపడుతున్న కార్యక్రమాలపై కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. జనగామ కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలన్నారు. పిచ్చి మొక్కలు తొలగిస్తూ, మురుగు కాల్వలను శుభ్రపరుస్తూ, మురికి నీటి కాల్వలు, కుంటలలో ఆయిల్ బాల్స్ వేయించాలన్నారు. తాగునీటి సరఫరాపై ప్రతీ నెలా 1, 11, 21 తేదీల్లో ట్యాంకులను శుభ్రం చేయించి క్లోరినేషన్ చేయించిన తాగునీటిని సరఫరా చేస్తూ రిజిస్టరులో నమోదు చేయాలన్నారు. ఈనెల 10 లోపు నిర్దేశించిన ఫిట్టింగ్ లక్ష్యాలు సాధించాలన్నారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు నర్సరీలో మొక్కలను సిద్ధం చేసి ఉంచాలని, ఇంటింటికీ ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేపట్టేందుకు హోమ్‌స్టెడ్ మొక్కలు సిద్ధం చేసుకోవాలన్నారు. సమావేశంలో డీపీవో స్వరూప, డీఆర్‌డీవో వసంత, జెడ్పీసీఈవో మాధురిషా, అధికారులు పాల్గొన్నారు.

పన్నుల సేకరణతో సమకూరుతున్న ఆదాయం..

జనగామ పట్టణంలోని అన్ని రకాల వ్యాపార, వాణిజ్య సముదాయాలను సర్వే నిర్వహించి పన్నుల వసూళ్లను చేపట్టినట్లు అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. 2024-25 సంవత్సరానికి 1,768 ట్రేడ్ లైసెన్స్‌లు ఉన్నాయని, వాటి డిమాండ్ రూ.28.13 లక్షలు కాగా ప్రతీ ఒక్క షాపును సర్వే చేసి ట్రేడ్ లైసెన్స్‌లు జారీ చేయడం జరిగిందన్నారు. 2025-26 సంవత్సరంలో 2,125 షాపులన్నింటికీ కొలతలు విధించి 150 షాపులకు రీమెజర్‌మెంట్ చేసి ట్రేడ్ లైసెన్స్‌లు జారీ చేస్తూ కొత్తగా 357 లైసెన్స్‌లు జారీ చేయడం జరిగిందన్నారు. జనగామలో మొత్తం అసెస్‌మెంట్స్ 15,574 కాగా ఇందులో నివాస గృహాలు 12,841 ఉన్నాయని, నివాసేతర గృహాలు 1,088, మిక్స్‌డ్ గృహాలు 1,648కి గాను రూ.567.64 లక్షలు డిమాండ్ ఉందన్నారు. భువన్ సర్వేలో భాగంగా పట్టణంలోని 2730 గృహాలను రీఅసెస్‌మెంట్ చేయగా రూ.44.89 లక్షల డిమాండ్ పెంచడం జరిగిందన్నారు. శిథిలావస్థలో 65 గృహాలను గుర్తించి వానికి రూ.28.43 లక్షలు ఆన్‌లైన్ నుండి తొలగించారన్నారు. భవన నిర్మాణానికి ప్రతి ఒక్కరు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.

గ్రామాల్లో పీరీల సందడి




సముద్రాలలో పీరీల ఊరేగింపు

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): సముద్రాల, ఇప్పగూడెం, ఘన్‌పూర్, శివునిపల్లి గ్రామాల్లో శనివారం పీరీల సందడి నెలకొంది. మతసామరస్యానికి ప్రతీకగా గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలు సవార్లను ఎత్తుకొని ఆసయ్ దూలా అంటూ భక్తితో ఊగిపోయారు. ఇళ్ల ముందరికి పీరీలు వచ్చిన క్రమంలో భక్తులు పీరీలకు అడ్డంగా బిందెలతో నీళ్ల పోసి, దట్టీలు కట్టి, కుడకలు, ఊదు సమర్పించి భక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో బత్తుల బాలరాజు, వీరగోని నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీపీ

దేవరుప్పుల, జూలై 5 (ఆంధ్రజ్యోతి): దేవరుప్పుల పోలీస్‌స్టేషన్‌ను శనివారం జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, సీజ్ చేసిన వాహనాలు, పెండింగ్ కేసుల వివరాలను ఎస్సై సృజన్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో సీజ్ చేసిన పాత వాహనాలతోపాటు వీపీవోలు మెయింటెన్ చేసే బుక్‌లను పరిశీలించారు. అనంతరం కామారెడ్డిగూడెం వాగు వద్ద ఇందిరమ్మ ఇళ్లకు తరలుతున్న ఇసుక స్థలాన్ని సందర్శించారు. డీసీపీ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు, అభివృద్ధి పనులకు ఇసుకను వినియోగించేలా చూడాలని, అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు.



రికార్డులను పరిశీలిస్తున్న డీసీపీ రాజమహేంద్రనాయక్

సాగు సవ్వడి...



రాఘవాపురంలో నాగళ్లతో దున్నుతుండగా విత్తనాలు వేస్తున్న రైతులు

తాటికొండలో నాటు వేస్తున్న మాజీ సర్పంచ్ ఉమాదేవి



పాలకుర్తి, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలో రైతులు వ్యవసాయ పనుల్లో బిజీ బిజీగా ఉన్నారు. మూడు రోజుల నుంచి వర్షాలు కురవడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. గత నెలలో వర్షాలు రాక విత్తనాలు మొలకెత్తలేదు. దీంతో మరోసారి విత్తనాలు వేసే పనిలో పడ్డారు. కొందరు నాట్లు వేస్తుండగా, మరికొందరు పత్తి చేలల్లో కలుపు తీస్తున్నారు. ఇంకొందరు ఎరువులు చల్లుతూ, గడ్డి పెరగకుండా స్ప్రే చేస్తున్నారు. పల్లెల్లో చేను, చెలకల్లో ఎటూ చూసిన సందడి నెలకొంది.

- స్టేషన్‌ఘన్‌పూర్ (ఆంధ్రజ్యోతి): తాటికొండ గ్రామ మాజీ సర్పంచ్ చల్లా ఉమాదేవి శనివారం గ్రామంలోని వారి వ్యవసాయ బావి కూలీలతో కలిసి నాటు వేశారు. హైదరాబాద్‌లో స్థిరపడినా తమ పొలంలో నాటు పెట్టే అనుభూతి మరిచిపోలేనిదన్నారు.

యశోద హాస్పిటల్స్
యశోద మెడికల్ సెంటర్
1వ అంతస్థు, జై గోవింద్ కాంప్లెక్స్, ఎస్‌బిఐ పక్కన, నక్కలగుట్ట, హన్మకొండ
సూపర్ స్పెషాలిటీ వైద్యనిపుణులు మీ చేరువలో

ప్రత్యేకతలు	వైద్యులు	తేది - సమయం
వాస్కులర్ కన్సల్టేషన్: అన్ని రకముల రక్త నాళాల వ్యాధులు, కాళ్లలో నరాలు మెలి తిరిగి ఉబ్బుట, రక్త సరఫరా లోపంతో కాలినరాలు చెడిపోయి చర్మం నల్లగా మారడం, వెరికోజ్ వీన్స్ కోసం ఎండోవీనస్ అబ్లేషన్, కాలిలో షుగర్ వ్యాధి వల్ల వచ్చే మానని పుండ్లు	డా॥ డి. ప్రభాకర్ MS, M.Ch కన్సల్టెంట్ వాస్కులర్ & ఎండో వాస్కులర్ సర్జన్ యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	08-07-2025 2వ మంగళవారం ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
క్యాన్సర్‌వ్యాధులకు కన్సల్టేషన్: మానని పుండ్లు, రొమ్ములో కణతులు, గర్భసంచి కాన్సర్, థైరాయిడ్ కాన్సర్, జీర్ణకోశ కాన్సర్, రెక్టమ్ కాన్సర్, నోటి కాన్సర్, గొంతు కాన్సర్ మరియు ప్రోస్టేట్ కాన్సర్	డా॥ హేమంత్ ఉదయరాజు MS (General Surgery), MCh (Surgical Oncology), DNB (Surgical Oncology) డైరెక్టర్ అంకాలజీ & మినిమల్ యాక్సెస్ ఆంకో సర్జరీ & రోబోటిక్ సర్జన్ యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	09-07-2025 2వ బుధవారం ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
కిడ్నీ వ్యాధులకు కన్సల్టేషన్: కిడ్నీ మార్పిడి అవసరం ఉన్న వాళ్ళు, డయాబెటిస్ వల్ల వచ్చే కిడ్నీ వ్యాధులు, అధిక రక్తపోటు, మధుమేహం వ్యాధిగ్రస్తులలో మూత్రపిండాల సమస్యలు, కానిక్ & అక్యూట్ కిడ్నీ వ్యాధి సమస్యలు, హీమో డయాలసిస్ & పెరిటోనియల్ డయాలసిస్ సమస్యలు	డా॥ నాగార్జున సిహెచ్ MBBS, DNB (Internal Medicine), DrNB (Nephrology) అసోసియేట్ కన్సల్టెంట్ నెఫ్రాలజీ యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీ	
ఎలక్ట్రోఫిజియాలజీ మరియు హార్ట్ ఫెయిల్యూర్ వ్యాధులకు: గుండె దడ, స్పృహ కోల్పోవడం, ఆయాసం, కళ్ళు తిరగడం, కాళ్ళ వాపు, పేస్‌మేకర్ అమర్చబడిన పేషెంట్, హార్ట్ ఫెయిల్యూర్ పేషెంట్	డా॥ చంద్రమౌళి ఎస్ మంత్రవడి MD, DM, IDCC, PDF (EP), ECDS, EEPS కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ & ఎలక్ట్రోఫిజియాలజిస్ట్ యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	
ఆర్థోపెడిక్ / కీళ్ళమార్పిడి కన్సల్టేషన్: మోకాళ్ళు, తుంటి, మోచేయి, కీళ్ళ మార్పిడి, మరియు ఎముకల సంబంధిత వ్యాధులు	డా॥ బ్రిజేష్ కిదియూర్ MS (Ortho), A.O. Trauma కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ ట్రామా & జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	10-07-2025 2వ గురువారం ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
క్యాన్సర్ వ్యాధులకు కన్సల్టేషన్: ఊపిరితిత్తుల కాన్సర్, రొమ్ములో కాన్సర్, జెనిటో-యూరినరీ క్యాన్సర్లు, జీర్ణకోశ క్యాన్సర్, స్త్రీ జననేంద్రియ క్యాన్సర్, చిన్నపిల్లల్లో క్యాన్సర్	డా॥ సందీప్ కుమార్ తుల MD Radiation Oncology, PGIMER (National Institutional Ranking Frame work-Rank 2) కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	
రక్త సంబంధిత వ్యాధులు: ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గడం పెరగడం, బ్లడ్ క్యాన్సర్, లింఫోమా, మైలోమా, రక్తహీనత, రక్త సంబంధిత వ్యాధులు అన్ని రకాల బ్లడ్ క్యాన్సర్ సంబంధిత వ్యాధులు	డా॥ కె. కరుణ కుమార్ MD, DNB Clinical Hematology కన్సల్టెంట్ హెమటాలజిస్ట్, హెమటో-ఆంకాలజిస్ట్ & బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	
మెదడు, వెన్నెముక మరియు నరాల వ్యాధులు: మెదడులో గడ్డలు, రక్త స్రావం, చీము గడ్డలు, పక్షవాతం, తలకు గాయం, తల నొప్పి, పార్కిన్సన్ మరియు ఫిట్స్ వ్యాధులకు, డిస్క్ సమస్యలు,వెన్నుపాము గడ్డలు, ఫ్రాక్చర్ మరియుక్లిష్టమైన న్యూరో శస్త్రచికిత్సలు	డా॥ కె. ఎస్. కిరణ్ MS (Gen Surgery), M.Ch (Neurosurgery) (OSM) Ex-Assistant Professor, NIMS కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ సెరెబ్రోవాస్కులర్, స్కల్ బేస్, ఫంక్షనల్ న్యూరోసర్జరీ మరియు మినిమల్లి ఇన్వాసివ్ వెన్నెముక సర్జరీ యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	11-07-2025 2వ శుక్రవారం ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
కిడ్నీ వ్యాధులకు కన్సల్టేషన్: కిడ్నీ మార్పిడి అవసరం ఉన్న వాళ్ళు, డయాబెటిస్ వల్ల వచ్చే కిడ్నీ వ్యాధులు, అధిక రక్తపోటు, మధుమేహం వ్యాధిగ్రస్తులలో మూత్రపిండాల సమస్యలు, కానిక్ &అక్యూట్ కిడ్నీ వ్యాధి సమస్యలు, హీమోడయాలసిస్ మరియు పెరిటోనియల్ డయాలసిస్ సమస్యలు	డా॥ అరుణ్ కుమార్ పొన్న MD, DM Nephrology (Osm) Fellowship in Clinical (Dialysis, Transplant) & Critical Care Nephrology, American Hypertension Society Certified Specialist - Ottawa, Canada కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ యశోద హాస్పిటల్స్, సోమాజిగూడ	
కార్డియో థొరాసిక్ సర్జరీ కన్సల్టేషన్: ఛాతిలో నొప్పి, ఊపిరి ఆడకపోవడం (ఆయాసం), గుండె త్వరగా కొట్టు కోవడం, శస్త్రచికిత్స తీసుకోవడంపై రెండవ అభిప్రాయం, రీడో & అయోర్టిక్ సహా కాంప్లెక్స్ కార్డియా సర్జరీస్, ఎం.ఐ.సి.ఎస్., సర్జరీస్ ఫర్ హార్ట్ ఫెయిల్యూర్	డా॥ గిరిధర్ హాలిప్రసాద్ DNB (Gen. Surgery), M.Ch (CTVS), FRCS (C-Th, Edinburgh) కన్సల్టెంట్ హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ & కార్డియోథొరాసిక్ సర్జన్ యశోద హాస్పిటల్స్, సోమాజిగూడ	12-07-2025 2వ శనివారం ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
ఊపిరితిత్తుల వ్యాధులు : దీర్ఘకాలిక దగ్గు, శ్వాస తీసుకోవటంలో కష్టం, ఊపిరితిత్తుల క్యాన్సర్, శ్వాసలో గురక, ఇన్ఫెక్షన్, ప్లూరల్ ఎఫ్యూషన్	డా॥ బి ఆర్ దినుష MBBS, MD, FIP, FSM అసోసియేట్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీ	

అపాయింట్‌మెంట్ కొరకు: 0870 - 2427777 | 2447778 | 2447779 | 707 570 4542

పులిపిరికి అరుదైన చికిత్స

ఆకుపసరుతో నిమిషాల్లో తొలగింపు



పులిపిర్లపై చికిత్స చేస్తున్న దృశ్యం

వరంగల్ జిల్లా, జూలై 5: పులిపిర్లకు వడియార మల్లికార్జున అరుదైన చికిత్స నందిస్తున్నారు. ఆకు పసరుతో నిమిషాల్లో శరీరంపై ఉన్న పులిపిర్లు తొలగిస్తామంటున్నారు. వరంగల్ జిల్లా, హన్మకొండలోని నక్కల గుట్ట, హోటల్ హరిత కాకతీయ, హన్మకొండ నందు ఆయన పులిపిర్లకు చికిత్స అందిస్తున్నారు. ఈ నెల 5, 6, 7 తేదీల్లో మూడు రోజుల పాటు వాటికి చికిత్స అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం పలువురికి పులిపిర్లు తొలగించారు. సాధారణంగా మనిషిలో 7 రకాలుగా ఈ పులిపిర్లు కనిపిస్తాయన్నారు. ఏ రకమైన పులిపిరినైనా సరే తాము సేకరించిన పొడిని తడిపిన దూదితో పులిపిరిపై అద్ది తక్షణమే తొలగిస్తామన్నారు. అనంతరం అదే పొడి మళ్లీ పులిపిరి తొలగించిన ప్రదేశంలో అద్దుతామన్నారు. అది, సోమవారం రెండు రోజుల్లో మాత్రమే వైద్యం అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 9849628485 నెంబర్లులోని సంప్రదించాలన్నారు.

బాతులను రక్షించబోయి.. ప్రాణాలు వదిలాడు




కట్టయ్య మృతదేహం

గూడూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : బావిలో పడిన బాతులను రక్షించడానికి పోయి.. ఓ వ్యక్తి ప్రాణాలు విడిచిన ఘటన గూడూరు మండలం అయోధ్యపురం శివారు రాంపురంలో శనివారం చోటు చేసుకుంది. గూడూరు ఎస్సై గిరిధర్ తెలిపిన వివరాల ప్రకారం.. రాంపురం గ్రామానికి చెందిన జోగ కట్టయ్య (65) తన బాతులు బావిలో పడ్డాయి. వాటిని రక్షించడానికి తాడు సాయంతో బావిలోకి దిగాడు. బాతులను రక్షించే ప్రయత్నంలోనే తాడు వదిలిపెట్టడంతో బావిలోపడ్డాడు. అతనికి ఈత రాకపోవడంతో బావిలో మునిగి మృతి చెందా డు. మృతుడి భార్య రామక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు సాంబయ్య, సారంగంలు ఉన్నారు.

స్థానిక పోరుకు రంగం సిద్ధం..

- మొదట జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు? ● ఆ తరువాత పంచాయతీలకు..? ● ఎక్కడ చూసినా ఎన్నికలపైనే చర్చ
- సత్తాచాటేందుకు ఉవ్విళ్లూరుతున్న ప్రధాన పార్టీలు ● రిజర్వేషన్లపై ఉత్కంఠ ● సన్నద్ధమవుతున్న అధికార యంత్రాంగం



వెంకటాపూర్, జూలై 5, (ఆంధ్రజ్యోతి):గ్రామాల్లో స్థానిక సంస్థల సందడి మొదలైంది. రాష్ట్ర కేబినెట్‌లో నిర్ణయం తీసుకొని ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తామని ఇటీవల మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించడంతో ఎక్కడ చూసినా ఎన్నికల చర్చే సాగుతోంది. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యుల పదవులు ఏడాదిన్నర కాలం ఖాళీగా ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రుల నుంచి ప్రకటనలు రావడంతో గ్రామాల్లో ఆశావాహులు పోటీకి సిద్ధమవుతున్నారు. కాగా, ఈ నెలాఖరులో ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

సర్పంచ్ ఆశావహుల్లో నిరుత్సాహం

చాలామంది గ్రామాల్లో సర్పంచ్ పదవులకోసం పోటీ పడుతున్నారు. అయితే ముందుగా సర్పంచ్ ఎన్నికలు వస్తాయనుకుంటే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగుతాయన్న ప్రకటనతో వారు దిక్కుతోచని స్థితిలోపడ్డారు. ముందుగా ఎంపీటీసీ, టికెట్ కోసం పోటీ పడి గెలిస్తే సర్పంచ్‌గా పోటీ చేయడం వీలుకాదు. ప్రజాబలం ఉన్న వారిని ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ సభ్యులుగా రంగంలోకి దించడానికి ప్రధాన పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఈ క్రమంలో సర్పంచ్ పదవికి పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులు తీవ్ర ఉత్కంఠలో ఉన్నారు.

రిజర్వేషన్లపై ఉత్కంఠ

ఈ నెలాఖరులోగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుండడంతో ఆశావాహుల్లో రిజర్వేషన్ ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీకి చెందిన నాయకులు పోటీకి రెడీ అవుతున్నారు. ఎన్నికల్లో అనుసరించిన విధానాన్నే పాటించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ఆత్మీయ పలకరింపులు

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలుంటాయని సర్కార్ నుంచి సంకేతాలు వస్తున్న నేపథ్యంలో పోటీదారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఈ క్రమంలో నిత్యం గ్రామాల్లో తిరుగుతూ ప్రజలను ప్రసన్నం చేసుకుంటున్నారు. గల్లీల్లో యువతను మచ్చిక చేసుకోవడం కోసం దావత్‌లు ఇస్తున్నారు. కొందరైతే వ్యాపార, ఉద్యోగరీత్యా నగరంలో నివాసం ఉంటున్న వారికి ఫోన్లు చేస్తూ పలకరిస్తున్నారు.

నిధుల సమీకరణపై కసరత్తు

ఎన్నికల్లో పోటీ చేయాలంటే దండిగా నిధులు అవసరమయ్యే అవకాశం ఉంది. దీంతో ఆశవాహులు నిధుల వేటలో పడ్డారు. ఎన్నికల నోటిఫికేషన్ వస్తే డబ్బులు సమీకరణ పెద్ద కష్టంగా మారుతుందనే ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

ములుగు జిల్లా వివరాలు

ఎంపీటీసీ స్థానాలు :	83
జెడ్పీటీసీ స్థానాలు :	10
గ్రామపంచాయతీలు :	171
మునిసిపాలిటీ :	01
పంచాయతీ డివిజన్స్	01
మండలాలు :	10
జిల్లా వ్యాప్తంగా వార్డుల సంఖ్య	1520
జిల్లాలోని పోలింగ్ స్టేషన్ల సంఖ్య	1535
జిల్లా ఓటర్లు మొత్తం :	2,45,048
మహిళలు :	1,26,433
పురుషులు :	1,18,590
ఇతరులు :	25

ఫిబ్రవరిలోనే ముగిసిన శిక్షణ

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉంది. రాష్ట్ర ఎన్నికల సంఘంతో పాటు ప్రభుత్వం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు చేస్తూనే ఉంది. ఓటర్ల జాబితా, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, ఎన్నికల గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ బాక్స్‌లు సిద్ధంగా ఉంచారు. రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్, పీవోలు, ఏపీవోలకు ఎన్నికల నిర్వహణపై ఫిబ్రవరిలోనే శిక్షణ ఇచ్చారు.

మార్కెట్ చైర్‌పర్సన్‌గా కల్యాణి



ములుగు టౌన్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ములుగు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా రేగా కల్యాణి నియమితులయ్యారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.రఘునందన్‌రావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ములుగు జిల్లా వ్యవసాయ చైర్మన్ పదవి రిజర్వేషన్ల ప్రకారం ఎస్టీ (జనరల్)కు కేటాయించినట్టు తెలిపారు. 15 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. వైస్ చైర్మన్‌గా సేదా సారంగం, డైరెక్టర్లుగా ఆర్.సీతారం, కొమరం బాలయ్య, లక్కి. వెంకన్న, ముక్తి రామస్వామి, చర్ప పగడయ్య, పోరిక ప్రమీల, పాలకుర్తి సమ్మయ్య, అర్రెం వెంకన్న, దేవ్‌సింగ్, పెద్ది రాజ్‌కుమార్‌తోపాటు గోవిం దరావుపేట పీఏసీఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ ములుగు, మునిసిపల్ స్పెషల్ అధికారిని నియమించారు. ఈ సందర్భంగా కల్యాణి మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన మంత్రి సీతక్కకు, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా హేమాచలుడి మాస కల్యాణం



హేమాచల క్షేత్రంలో కల్యాణం జరుపుతున్న అర్చకుడు

భారీగా తరలివచ్చిన భక్తజనం

మంగపేట, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు హేమాచలకొండలపై వెలిసియున్న ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత లక్ష్మీ నరసింహస్వామి మాస కల్యాణోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఉత్సవ మూర్తులన నూతన వస్త్రాలు, మాలలతో సుందరంగా అలంకరించి అధిరోహించారు. ప్రధానార్చకుడు ముక్కమల్ల రాజశేఖర శర్మ, విశ్రాంతి అర్చకుడు కైంకైర్యం రాఘవాచార్యులు ఆధ్వర్యంలో అర్చక బృందం, శాంతి కల్యాణం, కల్యాణ క్రతువును నిర్వహించారు. 10 మంది జంటలు ఇందులో పాల్గొన్నారు. వందలాది మంది భక్తులు కల్యాణ క్రతువును వీక్షించి మంత్ర ముగ్ధులయ్యారు. అనంతరం భక్తులకు దైవ దర్శనాలు గావించిన అర్చకులు అని పెద్ది మురళీకృష్ణశర్మ, వెంకటనారాయణ శర్మలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యనారాయణ, ఉద్యోగులు లక్ష్మీనారాయణ, సీతారాములు, సుధీర్‌తో పాటు తాత్కాలిక ఉద్యోగులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో భక్తుల సందడి



గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

మహదేవపూర్, లజూలై 5(ఆంధ్రజ్యోతి) : మండలంలోని కాళేశ్వరంలో శనివారం భక్తజనం పోటెత్తారు. ముందుగా గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు. శుభానందదేవి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో గోరింటాకు వేడుక



గోరింటాకును తయారు చేస్తున్న సింగరేణి సేవా సమితి సభ్యులు

కృష్ణకాలనీ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇల్లందుక్లబ్ హౌజ్‌లో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకను శనివారం నిర్వహించారు. సేవా సమితి అధ్యక్షురాలు ఏనుగు సునీతా హాజరై గోరింటాకు పోటీలను తిలకించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోరింటాకు చర్మ వ్యాధులను నుంచి రక్షిస్తుందన్నారు. ప్రతి అషాడ మాసంలో మహిళలంతా గోరింటాకు పెట్టుకోవడం సంప్రదాయమన్నారు.


తీర్థయాత్రలకు ప్రత్యేక బస్సు

జనగామ రూరల్, జూలై 5(ఆంధ్రజ్యోతి): జనగామ నుంచి తీర్థయాత్రలకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్టు డిపో మేనేజర్ స్వాతి శనివారం ప్రకటనలో తెలిపారు. జనగామ నుంచి కాణిపాకం, శ్రీపురం, అరుణాచలం, కంచి, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈనెల 8న రాత్రి 9 గంటలకు జనగామ బస్టాండు నుంచి బయల్దేరి తిరిగి 12న ఉదయం 5 గంటలకు జనగామకు చేరుకుంటుందన్నారు. టికెట్ ధర పెద్దలకు రూ.4,500, పిల్లలకు రూ.2,500 ఉంటుందన్నారు. వివరాలకు 73828 52923, 97016 62126 నంబర్లలో సంప్రదించాలన్నారు.

రైలునుంచి జారిపడి బీహార్ వాసి మృతి

డోర్నకల్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): డోర్నకల్ రైల్వే జంక్షన్, పాపటపల్లి రైల్వేస్టేషన్ మధ్య ఎగువలైన్‌లో బుగ్గవాగు సమీపంలో రైలునుంచి జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. గుర్తు తెలియని రైలు నుంచి జారిపడి గాయపడి మృతి చెంది ఉన్న ఓ వ్యక్తిని స్థానికులు గుర్తించి రైల్వే అధికారులకు సమాచారం ఇచ్చారు. మృతుని వద్ద లభించిన ఆధార్‌కార్డులో మృతుడు ఉపేంద్రమాంఝీ (46) బులార్‌బెడ్ పోస్టు, బారచెట్టి, గయాజిల్లా, బీహార్ రాష్ట్రానికి చెందిన వాడుగా గుర్తించారు. ఆధార్‌కార్డులో ఉన్న ఫోన్ నెంబర్ ద్వార మృతుని బంధువులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని అన్నంఫౌండేషన్ సహకారంతో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

మరిపెడకు జూనియర్ సివిల్ కోర్టు



మరిపెడ సూచిక బోర్డు

మరిపెడ, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : మరిపెడకు జూనియర్ సివిల్ కోర్టును రాష్ట్ర ప్రభుత్వం మంజూరి చేస్తూ 47 జీవోను విడుదల చేసింది. శనివారం లీగల్ అఫైర్స్ లెజిస్లేటీవ్ అఫైర్స్ జస్టీస్, రాష్ట్ర సెక్రటరీ ఆర్.తిరుపతి సంబంధిత అధికారులకు ఉత్తర్వులు విడుదల చేశారు. మరిపెడకు జూనియర్ సివిల్ కోర్టు మంజూరు కావడంతో ఈ ప్రాంత అడ్వకేట్స్, కక్షిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కోర్టు మంజూరికి కృషి చేసిన మాజీ ఎంపీ, సీనియర్ కాంగ్రెస్ నేత ఆర్.సురేందర్‌రెడ్డి, డిప్యూటీ స్పీకర్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్, ఖమ్మం, మహబూబాబాద్ ఎంపీలు ఆర్.రఘురామ్‌రెడ్డి, బలరాంనాయక్‌లకు మరిపెడ ప్రాంత ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి గత ఎన్నికప్పుడు ఇచ్చిన మాట ప్రకారం మరిపెడకు జూనియర్ సివిల్ కోర్టు మంజూరి చేయడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో సంతోషం నెలకొంది.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చిన్నగూడూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో రవిరాథోడ్ ఆదేశించారు. మండలంలోని ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ సకాలంలో రోగులకు వైద్య సేవలందించాలన్నారు. అనంతరం ఓపీ రోగిని పరిశీలించి చికిత్సను అందించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, బిచ్చు, వైద్య సిబ్బంది ఉన్నారు.

నవోదయలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మామునూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లా మామునూరులోని జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. 2026-27 విద్యా సంవత్సరానికి గాను జవహర్ నవోదయ విద్యాలయ(జేఎన్‌వీ)లో 6వ తరగతిలో ప్రవేశాలకు డిసెంబరు 13న నిర్వహించే ఎంపిక పరీక్షకు అర్హులైన విద్యార్థులు ఈనెల 29 లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపికలో భాగంగా ప్రస్తుత సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ఉండాలని, మే 1, 2014 నుంచి జూలై 31, 2016 మధ్య జన్మించిన విద్యార్థులు అర్హులని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 3, 4వ తరగతులు చదివి ఉండాలని స్పష్టం చేశారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 29వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. మరిన్ని వివరాలకు 9491034552 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

సైబర్ నేరగాళ్ల వలలో వైద్యుడు

- రూ. 7.70 లక్షలు

బ్యాంకు ఖాతా నుంచి బదిలీ

మహబూబాబాద్ క్రైం, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : సైబర్ నేరగాళ్ల వలకు మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ సీనియర్ వైద్యుడు చిక్కాడు. సీబీఐ అధికారులమని చెప్పి వైద్యుడి బ్యాంకు ఖాతా నుంచి రూ.7.70 లక్షలు నగదును బదిలీ చేసుకున్న విషయం శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిం ది. టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పాత బజారుకు చెందిన ఓ సీనియర్ వైద్యుడికి గతనెల 26న ఫోన్‌చేసి బెంగుళూరు నుంచి సీబీఐ అధికారిని మాట్లాడుతున్నానని మీ ఆధార్ కార్డుతో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు సిమ్‌కార్డు వాడుతున్నారని, ఓ మహిళతో అసభ్యంగా ప్రవర్తించినట్లు కేసు నమోదైందని బెదిరించారు.

మీ పేరుపై వారెంట్ ఉన్నదని, కేసు రద్దు కావాలంటే కోర్టు నుంచి క్లియరెన్స్ పత్రాలు కావాలని అందుకు రూ.7.70 లక్షలు ఖర్చు అవుతుందని, విషయం ఎవరికి చెప్పవద్దని బెదిరించారు. దీంతో ఆందోళనకు గురైన వైద్యుడు గత మాసం 30న వారు చెప్పిన అకౌంట్‌లోకి బదిలీ చేశారు. ఆలస్యంగా తెలుసుకున్న వారు జరిగిన విషయాన్ని వైద్యుడి కుమారునికి వివరించడంతో సైబర్ నేరగాళ్ల మోసమని గమణించి మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అపరిచిత వ్యక్తులు ఫోన్‌చేస్తే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీఐ తెలిపారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

కాటారం, జూలై 5(ఆంధ్రజ్యోతి):విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్ డిమాండ్ చేశారు. కాటారం మండల కేంద్రంలోని బీసీ బాలుర గురుకులాన్ని ఎస్ఎఫ్ఐ నాయకులు శనివారం సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. విద్యాలయం ఆవరణలో బురదనీరు ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రైవేట్ భవనంలో ఉన్న బీసీ గురుకులంలో సరైన సౌకర్యాలు లేవని స్మరణ్ ఆరోపించారు. డివిజన్‌లో విద్యారంగ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం పోరుబాట పడతామన్నారు. ఎస్ఎఫ్ఐ కాటారం డివిజన్ నేతలు శ్రావణ్, తిరుపతి పాల్గొన్నారు.

స్నేహానికి మరణం లేదు

మిత్రుడి కూతురు చదువుకు స్నేహితుల తోడ్పాటు

ఆరేళ్లుగా బాలిక విద్యకు ఆర్థిక సహాయం



శివానికి స్కూల్‌ఫీజు అందజేస్తున్న అశోక్ మిత్రులు

కేసముద్రం, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : చిన్ననాటి స్నేహితుడు మరణిస్తే వారి పిల్లలకు ఆర్థిక సహాయం చేసి మర్చిపోయే మిత్రులను చూస్తుంటాం...ఇందుకు భిన్నంగా స్నేహితుడు చనిపోయినా తమ మధ్య స్నేహం బతికే ఉందని నిరూపిస్తున్నారు ఈ క్లాస్‌మెట్‌లు. ఆరేళ్లుగా ఏటా తమ క్లాస్‌మేట్ కూతురి చదువుకు సహకారాన్ని అందిస్తూ తమ స్నేహానికి ప్రాణం పోస్తున్నారు. కేసముద్రం మండలం వెంకటగిరికి చెందిన గాండ్ల అశోక్ 2018లో అనారోగ్యంతో మృతి చెందాడు. అంతకు ముందే అశోక్ భార్య మృతి చెందడంతో వారి కూతురు శివాని తల్లిదండ్రులు లేక నర్సంపేటలోని అమ్మమ్మ ఇంటి వద్ద ప్రైవేటు పాఠశాలలో చదువుతోంది. స్థానిక ఎస్‌వీపీ హైస్కూల్లో 1996-97 టెన్త్ బ్యాచ్‌కు చెందిన అశోక్ స్నేహితులు ఆయన కూతురు శివాని చదువు బాధ్యతను తీసుకున్నారు. అశోక్ మృతి చెందిన నాటి నుంచి ఆరేళ్లుగా ఏటా ఆమె విద్యకు అయ్యే పూర్తి ఖర్చును స్నేహితులే భరిస్తున్నారు. ఈ క్రమంలో నర్సంపేటలోని ప్రైవేటు పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న శివాని స్కూల్‌ఫీజు, వ్యాన్‌ఫీజు, నోట్‌పుస్తకాలు, బ్యాగ్, యూనిఫాం కోసం రూ.45వేలను మిత్రులే శనివారం చెల్లించారు. ఆరేళ్లుగా స్నేహితుని కుమార్తె చదువుకోసం సహకరిస్తున్న ఈ మిత్రులను పలువురు అభినందిస్తున్నారు. కార్యక్రమంలో వేమ సంతోష్, జలగం అనీల్, ఈ బ్యాచ్‌కు ఉపాధ్యాయుడు రాగి సోమనర్సయ్యాచారి పాల్గొన్నారు.



WANTED
★ Wanted Home Tutors to teach all subjects from Nursery to XII, Contact Immediately. Cell. No: 9676446450.
AJW-243335

WANTED
★ Wanted English and Telugu D.T.P Operator Cum Admin. Salary Rs. 15,000/- New Rising Sun High School, Wgl. Cell.No: 8333996260
AJW-17758

WANTED
★ Wanted Sales Girls with Experience to work in Garments & Saree Shop in Hanamkonda. Contact : 9885431515
AJW-3170

WANTED
★ Wanted Teachers to teach Primary ENG, 6 to 10 ENG, Maths, Hindi, (VP ENG), Come TR, Administrator, wardens F/M, Watchmen, Clerk, cum Receptionist, Chintal Bridge AVSHS, Dharmara WGL. Cell.No: 9848672108
AJW-243221

WANTED
★ వరంగల్ రైల్వేస్టేషన్ దగ్గరలోని శరణ్య హోటల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన మేనేజర్ కావలెను. 12గం॥ల డ్యూటీ, జీతం : 10,000/- రిటైర్‌మెంట్ అయిన వారికి ప్రాధాన్యత. సం॥ప్ర॥ 9949338712
AJW-243332

WANTED
★ బేబీస్ లైఫ్ హాస్పిటల్‌లో మరియు ఇంట్లో పని చేయుటకు ఆయాలు మరియు స్వీపర్స్ కావలెను. రోడ్ నెం.1, కాకాజీ కాలనీ, హన్మకొండ. సం॥ప్ర॥ 9989510003
AJW-243218

WANTED
★ హనుమకొండలో మా సంస్థ యందు పనిచేయుటకు 3 వీలర్ బ్యాక్ డ్రైవర్ మరియు సప్లయ్ బాయ్ కావలెను. మంచి వేతనం ఇవ్వబడును. సంప్రదించ వలసిన నెంబర్. : 9666717040.
AJM-13636

WANTED
★ హైదరాబాద్, గచ్చిబౌలిలోని ఇంట్లో పనిచేయుటకు పనిమనిషి (స్త్రీ) మరియు డ్రైవర్లు-2 కావలెను. ఆకర్షణీయమైన జీతం. సం॥ప్ర॥ 9885479100, 9700483111.
AJW-243329

WANTED
★ హోటల్ మరియు టిఫిన్ సెంటర్ పార్ట్‌నర్ కావలెను మరియు లేడి వర్కర్స్ అర్జెంటుగా కావలెను. సం॥ప్ర॥ 9573637686
AJW-243221

కావలెను
★ రామప్ప జూనియర్ కళాశాల నందు వార్డెన్‌గా పని చేయుటకు డిగ్రీ పూర్తి చేసిన యువకులు కావలెను. జీతం 10 వేల నుండి 15 వేల వరకు, ఉచిత భోజనం మరియు వసతి కల్పించబడును. సం॥ప్ర॥ 9000471451, 7416936037
AJW-15797

PLOT FOR SALE
★ HNK హంటర్‌రోడ్ కోడెం కన్వెన్షన్ హాల్‌కి ఎదురుగా Lakeview నందు 3BHK, W/F 1820 S.Ft. (కొత్తది). అమ్మకానికి కలదు. Cont: 9390983630
AJM-13681

PLOT FOR SALE
★ KZP డిజిల్ కాలనీ (భవానినగర్) అక్షర స్కూల్ ప్రక్కన 3BHK, E/F 1470 S.Ft. 1st ఫ్లోర్ (కొత్తది) అమ్మకానికి కలదు. Cont: 9390983630
AJM-13682

PLOTS FOR SALE
★ హన్మకొండ, సుధానగర్, కుమార్‌పల్లి, ఇందిరనగర్, గౌతమ్‌నగర్, రెడ్డికాలనీ, రాఘవేంద్రనగర్, బాలసముద్రంలో ఖాళీ స్థలాలు మరియు ఇండ్లు అమ్మకానికి కలవు. శ్రీనివాస్. సం॥ప్ర॥ 7396946530
AJW-243315

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

PLOT FOR SALE
★ కాకతీయ యునివర్సిటి కి 50 మీటర్ల దూరంలో TNGOS KUDA లే అవుట్ నార్త్ ఈస్ట్ కార్నర్ 300 చ॥గ॥ ప్లాట్ ఇండ్ల మధ్యలో ఉన్న ప్లాట్ అమ్మబడును. సం॥ప్ర॥ 9573886955, 9849732480
AJW-243222

PLOT FOR SALE
★ వరంగల్ పబ్లిక్ స్కూల్ దగ్గర K.B.R రెసిడెన్సీ నందు 1450 S.Ft. 3BHK, (పాతది) గల "Flat" అమ్మకానికి కలదు. Cont: 9390983630
AJM-13683

PLOT FOR SALE
★ మడికొండ ఆంధ్రాబ్యాంక్ ప్రక్కన TNGO'S Layout Plot 300 చ॥గ॥ Clear Titleతో Full LRS Paid ప్లాట్ అమ్మబడును. (No Brokers) Cell. No : 9440203375
AJW-4165

PLOT FOR SALE
★ ములుగు రోడ్డు అయ్యప్ప గుడి దగ్గర, హంటర్ రోడ్డులో శాయంపేట్ హౌసింగ్ కాలనీ, సహకార నగర్‌లో ఓపెన్ ప్లాట్స్, ఇండ్లు, వ్యవసాయ భూములు అమ్మబడును. ITM College ఎ.3-32 గుంటలది అమ్మబడును. సం॥ప్ర॥ 9849458367.
AJW-4155

HOUSE FOR SALE
★ KU 'X' Road Tata Motors Dream land ఫంక్షన్ ఎదురుగా, విశాల్ మార్ట్ Near అక్షర కాలని మెయిన్ రోడ్డుకు 200 చ॥గ॥ లలో G+2 నూతనంగా నిర్మించబడుతున్న అన్ని వసతులు గల ఇండిపెండేంట్ ఇల్లు అమ్మబడును. సం॥ప్ర॥ 9849007864.
AJW-237398

FLATS FOR SALE
★ 1 BHK, 2 BHK & 3 BHK Flats with all facilities are for Sale @ 941 Sqft to 1914 Sqft with Reasonable prices at Vikas Nagar and Basit Nagar. Cell.No : 8897221187, 91775923357
AJW-243331

FLAT FOR SALE
★ At Naimnagar, Lashkar Singaram, Hnk, Owner's flat for sale 3 BHK Duplex flat with 2 Car Parking. Registration @ 1456 Sq.ft. Cell.No: 9441327806
AJW-4151

LAND FOR SALE
★ ధర్మసాగర్ మండలం, బంజర్‌పల్లి శివారులో చుట్టు ఫెన్సింగ్, ముందు వాల్ గేట్ & Successful Bore Water కలిగిన 1 ఎకరం 20 గుంటల భూమి అమ్మబడును. నో బ్రోకర్స్. సం॥ప్ర॥ 9849359714, 6309306757.
AJW-243333

WATER PROOFING
★ బిల్డింగ్ లీకేజెస్, రూఫ్/స్లాబ్ లీకేజెస్, సైడ్ వాల్స్ (నిమ్ము), వాటర్ ట్యాంక్స్ మొదలగునవి వాటర్ ప్రూఫింగ్ రసాయనాల ద్వారా నివారింపబడును. 10 సం॥ గ్యారెంటీ. సం॥ప్ర॥ 7386961381
AJW-243320

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

PLOT FOR SALE
★ వరంగల్ గవిచర్ల రోడ్డుకు, గూడెపాడు రోడుకు గల 2 ఖాళీ స్థలములు 127 చ॥గ॥లు, 150 చ॥గ॥లు తూర్పుఫేస్ అమ్మబడును. సం॥ప్ర॥ 7702792178, 9502208653.
AJW-237456

TO - LET
★ Hanumakonda 100 Ft. Darga Road, Gr.Flr-1600 Sft., 1st Flr + 2nd Flr. Each 2000 Sft. Commercial Building for Rent to Offices, Schools, Colleges etc., Cont : 9247145699
AJW-7666

TO - LET
★ #1-7-1589 శ్రీనివాసనగర్, కాళోజీ కూడలి వెనకాల, హనుమాన్ టెంపుల్ ఎదురుగా 3rd floor 2BHK for family, Rent Rs. 6,500/- 24/7 Water & అన్ని వసతులు కలిగిన ఇల్లు కిరాయికి ఇవ్వబడును. సం॥ప్ర॥ 9395561655
AJW-243325

TO - LET
★ కొత్తగా నిర్మించిన DNL రెసిడెన్సియల్ 2nd Floor లో 2BHK అద్దెకు ఇవ్వబడును. Govt Employeesకు ప్రాధాన్యత, కారు పార్కింగ్ సౌకర్యం కలదు. దేశాయిపేట రోడ్, టీచర్స్ కాలనీ, వరంగల్ సంప్ర సెల్ : 94407 21207
AJK-238188

CHANGE OF NAME
★ I, GAJJELA SHIRISHA (Old Name), H.No: 20-6-13/1, Kapuwada, fort Warangal, Warangal T.G, Have Changed my name from GAJJELA SHIRISHA to GAJJELA RADHIKA (New Name), W/o. GAJJELA SHYAMSUNDAR in my records
AJW-243334

సైనసైటీస్ సతాయిస్తుందా!
★ నిరంతరం ముక్కు కారడం, తలనొప్పి తుమ్ములు రావడం, స్వాసాడక పోవడం ఉంటే సంప్రదించండి డా॥ పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్, బాలసముద్రం రోడ్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, హన్మకొండ. సెల్ : 9959638214
AJW-7663

వృద్ధాశ్రమం
★ హన్మకొండ వడ్డెపల్లి నందు రామకృష్ణ పరమహంస వృద్ధాశ్రమంలో ఆధునిక వసతులతో గత 10 సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తు నూతనంగా బ్లాకు అందు బాటులోకి వచ్చింది సం॥ప్ర॥ 9848444020,9110551507.
AJW-243220

హోమ్ కేర్ సర్వీస్
★ స్టార్ ఓల్డ్ ఏజ్ హోమ్/హోమ్‌కేర్ సర్వీస్ 24గం॥, 12గం॥ వృద్ధులను, పెద్దవారిని, పేషంట్లను, చిన్న పిల్లలను చూసుకోవడానికి మీ ఇంటి వద్దకే అనుభవం గల వర్కర్లని స్త్రీ/పు॥లను పంపించగలము. సం॥ప్ర॥ 8186926067, 8977263124.
AJW-6636

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
9985411677

వరంగల్
9985406150
9985408173

జనగామ
9866431354

మహబూబాబాద్
9985418040

తొర్రూర్
9985418040

నర్సంపేట
9985418040

భూపాలపల్లి
9985401232

పరకాల
9985401232

మొబైల్ మేనియా!

- సెల్‌ఫోన్లకు కట్టు బానిసలుగా మారుతున్న పిల్లలు
- లేచింది మొదలు నిద్రపోయేంత వరకు సెల్‌ఫోనే లోకం
- ఆంధ్రజ్యోతి సర్వేలో వెల్లడైన దిగ్భ్రాంతి గొలిపే నిజాలు



హనుమకొండ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): పిల్లలపై సెల్‌ఫోన్ ప్రభావంపై శనివారం ఆంధ్రజ్యోతి సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో వెల్లడైన ఫలితాలు ఆందోళన కలిగించే రీతిలో ఉన్నాయి. పిల్లలు మొబైల్ ఫోన్లకు, డిజిటల్ స్ర్కీన్లకు పూర్తిగా బానిసలైనట్లు స్పష్టమవుతోంది. ఈ ధోరణి వారి మానసిక ఆరోగ్య స్థితిపై ప్రతికూల ప్రభావం వేస్తున్నట్టు తేటతెల్లమైంది. సెల్ బానిసత్వం గ్రామీణ ప్రాంతాలకన్నా పట్టణాల్లో తీవ్రంగా ఉన్నట్టు సర్వే గణాంకాలను బట్టి తెలుస్తోంది. పిల్లలు సెల్‌ఫోన్‌కు బానిసలవుతున్న నేపథ్యంలో ఈ విషయమై ఆంధ్రజ్యోతి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లల తల్లిదండ్రులను కలిసింది. వారి ముందు ప్రధానంగా 5 ప్రశ్నలు ఉంచింది.

ఉదయం లేవగానే మీ పిల్లలు సెల్ చూస్తున్నారా ? అన్న ప్రశ్నకు 80 శాతం మంది అవుననే సమాధానం చెప్పారు. 20 శాతం మంది మాత్రమే లేదన్నారు. దీనిని బట్టి పిల్లలు సెల్‌ఫోన్లకు ఎంతలా అలవాటుపడిపోయారో అర్థం చేసుకోవచ్చు. రాత్రి పొద్దుపోయే వరకు సెల్‌ఫోన్ చూస్తూనే ఉంటున్నారని, వద్దని వారిస్తే ఏడుపు లంకిస్తున్నారని, బలవంతంగా లాక్కుంటే ఇచ్చే వరకు వదిలిపెట్టడం లేదని తెలిపారు. సెల్ చూస్తూ ఏ అర్ధరాత్రో పడుకొని ఉదయం లేవగానే మళ్లీ సెల్‌ఫోన్ పట్టుకుంటున్నారని చెప్పారు.

అన్నం తినే టైమ్‌లోనూ సెల్ చూస్తున్నారా ? అన్ని ప్రశ్నకు అవునని 71 శాతం మంది, కాదని 29 శాతం మంది జవాబులు ఇచ్చారు. మామూలు సమయంలోనే కాకుండా అన్నం తినేటప్పుడు సెల్‌ను వారికి దూరంగా ఉంచడానికి ఎంత ప్రయత్నించినా సాధ్యం కావడం లేదన్న నిస్సహాయతను తల్లిదండ్రులు వ్యక్తం చేశారు. ఇవ్వకుంటే మొండి కేస్తున్నారని, తినని మారాం చేస్తున్నారని తెలిపారు. పిల్లలు అన్నం తినాలి కాబట్టి వారిని ఏదో విధంగా బుజ్జగించే ప్రయత్నంలో భాగంగా మొదట్లో ఆట వస్తువుగా ఇచ్చిన సెల్‌ఫోన్ ఇప్పుడు అదే వారికి వ్యసనంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన తర్వాత హోం వర్క్ చేయకుండా సెల్ పడుతున్నారా? అన్న ప్రశ్నకు 63 శాతం అవుననే చెప్పారు. 37 శాతం మంది లేదన్నారు. స్కూల్‌లో సెల్‌ఫోన్ చూసే అవకాశం లేకపోవడంతో అక్కడ ఉన్నంత సేపు వాటికి దూరంగా ఉన్నా వారి ధ్యాసంతా ఇంట్లో ఉన్న సెల్‌ఫోన్ మీదే ఉంటోందని, స్కూల్ అయిపోయి ఇంటికి రాగానే పుస్తకాలను పక్కనపడేసి హోం వర్క్ చేయకుండా సెల్‌ఫోన్ అందుకుంటున్నారని తెలిపారు. వారిని బుజ్జగించి, తాయిలాలు ఇచ్చి ఏదో విధంగా హోం వర్క్ చేసేలా చూడడం తప్ప అంతకు మించి ఏమీ చేయలేకపోతున్నామన్న అసహాయతను తల్లిదండ్రులు వ్యక్తం చేశారు.

సెలవు దినాల్లో ఫ్రెండ్స్‌తో ఆటలకు వెళ్లకుండా ఇంట్లోనే సెల్ చూసేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారా ? అన్న ప్రశ్నకు 63 శాతం మంది అవుననే చెప్పారు. 37 శాతం మందే లేదన్నారు. పిల్లలు సెల్‌ఫోన్‌కు బాగా అలవాటు పడడం వల్ల సెలవు దినాల్లోనూ ఎక్కువ సేపు దానితో గడుపుతున్నారని తెలిపారు. బయటకు వెళ్లి ఫ్రెండ్స్‌తో ఆడుకోవాలన్న ఆసక్తి వారిలో క్రమంగా సన్నగిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది వరకు పిల్లలు సెలవు దినాల్లో రోజంతా ఫ్రెండ్స్‌తో సంతోషంగా ఆడుకునేవారని, కానీ ఇప్పుడు వారి మానసికస్థితి మారిపోతోందని, సెల్ వారి లోకమైపోతోందని, సెల్‌ఫోనే వారికి ఇష్టమైన ఫ్రెండ్‌గా మారిపోతుందన్న ఆందోళనను వ్యక్తం చేశారు. దీని వల్ల సామాజిక సంబంధాలకు దూరమవుతున్నారన్నారు.

పిల్లలు ఏడిస్తే సెల్ ఇచ్చినవారిని ఊరుకో పెడుతున్నారా ? అన్న ప్రశ్నకు కూడా 76 శాతం మంది అవునని, తప్పటం లేదని చెప్పారు. వారిని ఊరుకోబెట్టడానికి సెల్ ఒక సాధనంగా వాడుకొంటున్నట్టు చెప్పారు. 24 శాతం మంది మాత్రం లేదన్నారు. సెల్ ఇవ్వకుండా వారిని మరో రీతిన ఊరుకోబెట్టేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

జాగ్రత్తలు తప్పనిసరి..

టీవీ, మొబైల్, ల్యాప్‌టాప్, కంప్యూటర్ వంటివి ఏవైనా సరే రెండు గంటలు వాడితే ప్రమాదమే. ప్రతీ 30 నిముషాలకు 20 సెన్లు విరామం ఇస్తూ 20 అడుగుల దూరం నుంచి చూడొచ్చు. అదీ విద్యా సంబంధ విషయాలకు మాత్రమే. ఎంటర్‌టేన్‌మెంట్ కంటెంట్ జోలికి వెళ్లకపోవడమే మంచింది. రాత్రి పడుకునే ముందు మొబైల్ చూడొద్దు. రాత్రి 8 గంటల తర్వాత ఇంటిని టెక్‌ఫ్రీ జోన్‌గా మార్చేయాలి. అవసరం ఉన్నా సరే మొబైల్ డేటాకు దూరంగా ఉండాలి.

ఊబకాయం

అర్బన్ ప్రాంతాల్లోని పిల్లల్లో ఎక్కువగా ఊబకాయం వస్తున్నట్టు సర్వేలో వెల్లడైంది. 30 శాతం మంది పిల్లలు తమ ఎత్తుకు తగినట్టు ఉండాల్సిన బరువు కన్నా ఎక్కువ ఉంటున్నారు. ఇందుకు కారణం సెల్‌ఫోన్లేనని స్పష్టమైంది. సెల్‌ఫోన్ పట్టుకొని ఎక్కువ సేపు కూర్చొని ఉండటం, సెల్‌ఫోన్ చూస్తూ ఏం తింటున్నారో, ఎంత తింటున్నారో తెలియక బరువు పెరిగి ఊబకాయులుగా మారుతున్నారు. నిద్రలేమి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

మొబైల్ గేమ్స్‌కు బానిసవుతున్నారు. దీనితో చిన్నవయసులోనే రక్తపోటు వచ్చే, విపరీతమైన ఒత్తిడి, అనవసరమైన పోటీ భావన పెరిగి, మానసిక అస్థిరతకు లోనయ్యే ప్రమాదం ఉందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. అమెరికన్ ఆకాడెమీ ఆఫ్ పీడియా ఫ్యూచర్స్ నివేదిక ప్రకారం రెండేళ్లలోపు పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ చూపించకూడదు. రెండు నుంచి ఎనిమిదేళ్లలోపు పిల్లలకు పెద్ద సమక్షంలో రెండు గంటల పాటు ఫోన్ ఇవ్వొచ్చు. అస్ట్రేలియా, లూసియానా, సౌత్‌కరోలినా వంటి దేశాల్లో 16 ఏళ్లలోపు పిల్లలకు సెల్‌ఫోన్లు ఇవ్వడం నిషేధం. అధిక స్ర్కీన్ టైమ్ వల్ల తలనొప్పి, మైగ్రేన్, డిజిటల్ స్ట్రెయిన్, కంటిచూపు మందగిస్తుంది. పిల్లలు శ్రద్ధగా వినే సామర్థ్యాన్ని కోల్పోతారు. ఫలితంగా చదువుకు దూరమయ్యే ప్రమాదముంది.

సమస్య పట్టణాల్లోనే ఎక్కువ

సెల్ బానిసత్వం గ్రామీణ ప్రాంతాల్లో కన్నా పట్టణాల్లోనే ఎక్కువగా ఉన్నట్టు సర్వే తేలింది. పల్లెల్లో స్మార్ట్ ఫోన్ల వాడకం తక్కువ. గ్రామీణులు ఇప్పటికీ సాధారణ మొబైల్ ఫోన్లనే వాడటం కనిపిస్తోంది. గ్రామాల్లో వైఫై నెట్‌వర్క్ అంతగా ఉండకపోవడం వల్ల స్మార్ట్‌ఫోన్ల వాడకం కూడా తక్కువగానే ఉంటోంది. దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలు సెల్ ఫోన్లకు అలవాటుపడడం కొంత మేరకు తక్కువగానే ఉంది. ఉదాహరణకు గ్రామీణ ప్రాంతమైన హసన్‌పర్తి మండలంలో నిర్వహించిన సర్వేలో ఉదయం లేవగానే పిల్లలు సెల్‌ఫోన్ చూడడం దాదాపుగా లేదని స్పష్టమైంది. అన్నం తినే టైమ్‌లో 30 శాతం మంది మాత్రమే సెల్ చూస్తున్నారు. స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన తర్వాత 70 శాతం మంది పిల్లలు సెల్‌ఫోన్ జోలికి వెళ్లకుండా బుద్ధిగా హోం వర్క్ చేసుకుంటున్నా రు. సెలవు దినాల్లో ఫ్రెండ్స్‌తో ఆడుకుంటున్నారు. పిల్లలు ఏడిస్తే 70 శాతం మంది పిల్లలను సెల్‌ఫోన్ లాంటివి ఇవ్వకుండా ఊరుకో పెడుతున్నారు.

ఆన్‌లైన్ క్లాస్‌లతో పిల్లలకు మొబైల్ అలవాటు

దూలం నిరంజన్, హనుమకొండ

ఆన్‌లైన్ క్లాస్‌ల విధానం వచ్చిన తర్వాత పిల్లలకు మొబైల్ ఫోన్ల వాడకం అలవాటుగా మారింది. కరోనా సమయంలో పాఠశాలలు, కళాశాల అధ్యాపకులు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించారు. అప్పటి నుంచి పిల్లల్లో మొబైల్ వాడకం పెరిగింది. సబ్జెక్టులకు సంబంధించి పిల్లలు మొబైల్ ద్వారానే అన్ని విషయాలు తెలుసుకుంటున్నారు.

మొబైల్ ఇవ్వకుంటే మారాం చేస్తున్నారు..

గట్టు రాంబాబు, హనుమకొండ



పిల్లలకు మొబైల్ ఇవ్వకుంటే మారాం చేస్తున్నారు. పిల్లలు మొబైల్‌లో ఎక్కువగా సినిమాలు, సినిమా పాటలు, ప్రైవేటు ఆల్బమ్స్ పాటలను డౌన్‌లోడ్ చేసుకొని చూస్తున్నారు. స్కూలుకు వెళ్లొచ్చిన తర్వాత ఎక్కువ సేపు మొబైల్‌తోనే గడుపుతున్నారు. వద్దని చెప్పినా వినటం లేదు.

ఆందోళన కలిగిస్తోంది

నాంపెల్లి శ్రీకళ, గృహిణి, కడిపికొండ



ఫోన్ చూడవద్దంటూ పిల్లలను ఎంత కోప్పడినా వారు నా మాట వినడం లేదు. పైగా కోపంగా చూస్తున్నారు. ఫోన్లు లాక్కుంటే చిరాకు పడుతున్నారు. ఫోన్ విషయంలో ప్రతిరోజూ ఏదో గొడవ. ఫోన్ కారణంగా చదువుపై ఆసక్తి కనబరచడం లేదు. ఇంట్లో ఏ పని చెప్పినా చేయడం లేదు. టీవీ కన్నా ఎక్కువగా ఫోన్‌కు అలవాటు పడుతున్నారు. ఫోన్ విషయంలో పిల్లల ప్రవర్తన ఆందోళన కలిగిస్తోంది.



మొక్కను నాటి నీళ్లు పోస్తున్న రవీందర్‌రావు

సహకారంతోనే సమాజాభివృద్ధి

టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

హనుమకొండ సిటీ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): సహకార సంస్థలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా అంతర్జాతీయ వేడుకల లక్ష్యమని డీసీసీ బ్యాంకు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు వెల్లడించారు. శనివారం హనుమకొండ నక్కలగుట్టలోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బ్యాంకు ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం జూలై మొదటి శనివారం పురస్కరించుకొని వేడుకల నిర్వహణ ఉంటుందని వివరించారు. సహకార సంస్థలపై అవగాహన పెంచడం, అంతర్జాతీయ సంఘీభావం, ఆర్థిక సామర్థ్యం, సమానత్వం, ప్రపంచ శాంతి తదితర అంశాలు వేడుకల నిర్వహణలో భాగంగా ఉంటాయన్నారు. జిల్లా సహకార బ్యాంకులో పీఏసీఎస్‌లు, రుణ సరఫరా, మార్కెటింగ్, డెయిరీ, హౌజింగ్ వంటి అనేక రంగాల్లో సహకార సంస్థలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా సహకార సంఘాలు, స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా ఎంతో ప్రగతి సాధించాయని పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పన శిక్షణలు, రైతుబంధు, రైతు బీమా తదితర పథకాలు సహకార సంఘాల ద్వారా సమర్థవంతంగా అమలవుతున్నట్లు చెప్పారు. సహకార భావనతోనే సమాజ అభివృద్ధి సాధ్యమనే నినాదంతో సహకార ఉద్యమాన్ని బలోపేతం చేసే కృషి జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జగన్‌మోహన్‌రావు, హరిప్రసాద్, నరేందర్, డీసీవో సంజీవరెడ్డి, సీఈవో వజీర్ సుల్తాన్, జీయం ఉషాశ్రీ, పద్మావతి, డీజీయం అశోక్, ఏజీయం స్రవంతి, మధు, రాజు, స్రవంతి, కృష్ణమోహన్ తదితర బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పగలు రెక్కీ.. రాత్రుళ్లు చోరీ

- తాళం వేసి ఉన్న ఇళ్లే దొంగల ముఠా టార్గెట్
- చాకచక్యంగా పట్టుకున్న నర్సంపేట పోలీసులు
- ఆరుగురి అరెస్టు.. పరారీలో మరొకరు
- రూ.19 లక్షల 20 వేల విలువైన సామగ్రి స్వాధీనం
- వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్‌కుమార్ వెల్లడి



మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ అంకిత్‌కుమార్

నర్సంపేట టౌన్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): వారంతా పట్టుమని 22 ఏళ్ల వయస్సు దాటని యువకులు. తాము చేసే పనులతో వచ్చే ఆదాయంతో జల్సాలకు సరిపోవడంతో ఒక దొంగల ముఠాగా ఏర్పడ్డారు. నర్సంపేట నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతూ ప్రజలకు కంటి మీద కునుకులేకుండా చేశారు. పగలు రెక్కీ నిర్వహిస్తూ తాళం వేసి ఉన్న ఇళ్లనే టార్గెట్ చేస్తూ రాత్రుళ్లు దొంగతనాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ముఠా సభ్యులను నర్సంపేట పోలీసులు శనివారం చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేశారు. ముఠాలోని ఆరుగురు నిందితులను పట్టుకోగా మరొకరు పరారీలో ఉన్నారు. నర్సంపేట పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్‌కుమార్ అరెస్టు వివరాలను వెల్లడించారు.

ఖానాపురం మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ పుల్లూరి రాజేష్, నర్సంపేట పట్టణానికి చెందిన డెకరేషన్ వర్కర్ వరెంకి అక్షయ్‌కుమార్, మెకానిక్‌లు జెట్టి అక్షయ్, నీరుపెల్లి సాయిరాం అలియాస్ బన్నీ, విద్యార్థి మాంకాల ఉదయ్, అలువాల విపిన్, ఖానాపురం మండలం టేకులతండాకు చెందిన బ్యాటరీ వర్క్సు వర్కర్ ఎం.సుభానీలు నిందితులు. వీరంతా కొన్ని రోజుల కిందట ముఠాగా ఏర్పడి ఎలాగైనా పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో తాళాలు వేసిన ఇళ్లల్లో రాత్రుళ్లు దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం వీరంతా కలిసి నిందితుల్లో ఒకరైన రాజేష్ ఆటో, ఎఫ్‌జడ్ మోటార్ సైకిల్, స్కూటీపై పగలంతా తిరుగుతూ తాళాలు వేసి ఉన్న ఇళ్లను రెక్కీ చేసేవారు. రాత్రి సమయంలో తాళం వేసిన ఇళ్ల తాళాలు, ఇళ్లల్లోని బీరువా తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడుతుండేవారు. వీరు దొంగలించిన బంగారు వస్తువులు రాజేష్, సుభానీల పేరుపై ఎవరికీ అనుమానం రాకుండా నర్సంపేట ముత్తూట్ బ్యాంక్‌లో కుదువ పెట్టేవారు. వెండి వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులకు విక్రయించేవారు. ఇలా వచ్చిన డబ్బులను అందరూ పంచుకొని జల్సాలు చేస్తుండేవారు. ఇలా ఎనిమిది కేసుల్లో నిందితులుగా ఉన్న పుల్లూరి రాజేష్, అక్షయ్‌కుమార్, మెకానిక్‌లు జెట్టి అక్షయ్, నీరుపెల్లి సాయిరాం అలియాస్ బన్నీ, మాంకాల ఉదయ్, ఎం.సుభానీలను నర్సంపేట పట్టణంలో పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. దొంగల ముఠా సభ్యుల్లోని ఒకరైన అలువాల విపిన్ పరారీలో ఉన్నాడు. వీరి నుంచి రూ.19 లక్షల 20వేల విలువైన ఏపీ20వై2200 నెంబర్ గల ఆటో, ఎఫ్‌జడ్ బైక్, టీవీఎస్ స్కూటీ, లెనెవో ల్యాప్ టాప్, మొబైల్ ఫోన్, 13 తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి ఆభరణాలు, నగదు రూ.2వేలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల అరెస్టులో ప్రతిభ కనబర్చిన ఎస్సై అరుణ్, కానిస్టేబుళ్లు రవి, నాగరాజు, సిబ్బందిని డీసీపీ అభినందించారు. ఈ సమావేశంలో ఏసీపీ రవీందర్‌రెడ్డి, సీఐలు రఘుపతిరెడ్డి, సాయిరమణ, ఎస్సైలు రవికుమార్, అరుణ్ పాల్గొన్నారు.

ఎలుగుబంట్ల పట్టివేత

- ఎలుగుబంటితో పాటు రెండు పిల్లలను బంధించిన రెస్క్యూ టీం

జఫర్‌గఢ్, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలో వివిధ ప్రాంతాల్లో సంచరిస్తున్న తల్లి, రెండు పిల్ల ఎలుగుబంట్లను అటవీ శాఖ అధికారుల నేతృత్వంలో రెస్క్యూటీం సిబ్బంది ఎట్టకేలకు బంధించారు. జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలం హనుమాన్‌తండా శివారులో పంట చేనులో సంచరిస్తున్న ఎలుగుబంట్లను శనివారం రెండు గంటలు శ్రమించి బంధించి హైదరాబాద్‌కు తరలించారు. జఫర్‌గఢ్, శివారు వడ్డెగూడెం, సూరారం, హిమ్మత్‌నగర్, తీగారం శివారు ప్రాంతాల్లో కొన్ని రోజులుగా తల్లి ఎలుగుబంటి తన రెండు పిల్లలతో సంచరిస్తుండడంతో శివారు కాలనీలు, పంట చేలు, రహదారులపై సంచరించే భయాందోళన గురయ్యారు. ఈ నేపథ్యంలో తీగారం పరిధిలోని హనుమాన్ తండా శివారులో ఓ రైతు పంట చేనులోని పూడ్చివేసిన పాత బావి ఒడ్డున వేప చెట్టు కింద రెండు పిల్లలతో తల్లి ఎలుగుబంటి శనివారం సంచరిస్తుండగా స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారమందించారు. జిల్లా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మురళీధర్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నర్సింగ్, సెక్షన్ ఆఫీసర్ జరీనా, తదితరులు వలల సాయంతో రెండు గంటలు శ్రమించి పట్టుకున్నారు. గుట్ట ఎక్కి దిగడం వల్ల తల్లి గాయపడి నీరసించినట్లుగా, తత్ఫలితంగా అక్కడ నుంచి వేరే చోటకు వెళ్లలేని స్థితిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అనంతరం వాటిని హైదరాబాద్‌లోని జూపార్కుకు తరలించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు రవి, అంజయ్య, వాచర్లు మోహన్‌నాయక్, సంతోష్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.



అటవీ శాఖ అధికారుల నేతృత్వంలో రెస్క్యూ టీమ్ బోనులో బంధించిన ఎలుగుబంట్లు

కాన్వకేషన్‌కు విస్తృత ఏర్పాట్లు

- పసందైన వంటకాలు.. అబ్బురపరిచే ఆతిథ్యం
- మల్టీకలర్‌లో ఇన్విటేషన్లు.. ప్రముఖులకు పిలుపు
- సుందరంగా తీర్చిదిద్దుతున్న కేయూ క్యాంపస్

కేయూ క్యాంపస్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): కాకతీయ యూనివర్సిటీ కాన్వకేషన్ సంబురాలకు సర్వాంగ సుందరంగా సిద్ధమవుతోంది. గతంలో కంటే భిన్నంగా వర్సిటీ క్యాంపస్‌లో ఈ దఫా 23వ కాన్వకేషన్ సంబురాలను పకడ్బందీగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేశారు. వర్సిటీ క్యాంపస్‌లో మొదటి గేటు నుంచి రెండో గేటు వరకు రోడ్లకు ఇరువైపుల చెత్తను తొలగించారు. అలాగే రోడ్లకు ఇరువైపుల ఉన్న డివైడర్లకు తీరొక్క రంగులు వేసి పండుగ కళను తెస్తున్నారు. ఎక్కడికక్కడ విభాగాల వారిగా ప్రొఫెసర్లు తమ ప్రాంతాల్లోని చెత్తా చెదారాన్ని తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. కాన్వకేషన్ సంబురాలు అంబరాన్ని తాకే విధంగా స్టీరింగ్ కమిటీ చైర్మన్‌తో పాటు సభ్యుల సమన్వయంతో పని చేస్తున్నారు.

పసందైన వంటకాలు..అబ్బుర పరిచే ఆతిథ్యం

వర్సిటీలో జరిగే కాన్వకేషన్ వచ్చే అతిథుల కోసం పసందైన వంటకాలను సిద్ధం చేయనున్నారు. వర్సిటీ క్యాంపస్‌లోని గెస్ట్‌హౌస్‌లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మతో పాటు, పాలక మండలి సభ్యులకు ఇతర సెనెట్ సభ్యులకు ఆతిథ్యం కల్పించనున్నారు. గవర్నర్ వడ్డించే వంటకాల్లో ప్రధానంగా నాన్‌వెజ్‌లో మటన్, చికెన్, ఫిష్ కర్రీలను సిద్ధం చేస్తున్నారు. ఇదిలా ఉండగా పీహెచ్‌డీ, బంగారు పతకాలు సాధించిన అభ్యర్థులకు వర్సిటీ సిబ్బందికి వర్సిటీలో క్యాంపస్‌లోని సోషియాలజీ విభాగం (పాత అడ్మిషన్ల డైరెక్టరేట్), స్పోర్ట్స్ బోర్డు కాంప్లెక్స్ ఆవరణల్లో వంటకాలను సిద్ధం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. శాఖాహార భోజనంలో ప్రధానంగా వెజిటేబుల్ కర్రీ, ఫ్రై, బయిల్డ్ ఎగ్‌తో పాటు మజ్జిగ, పెరుగుతో పాటు ఇతర వంటకాలను సిద్ధం చేస్తున్నారు. భోజనాల కమిటీకి చైర్మన్ జంతుశాస్త్ర విభాగం ప్రొఫెసర్ వై. వెంకయ్య, సభ్యులుగా హాస్టల్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎల్‌పీ రాజ్‌కుమార్, ఏఆర్ సీహెచ్. ప్రణయ్‌కుమార్, డాక్టర్ సంగాని మల్లేశ్వర్‌లను నియమించారు.


The Vice-Chancellor and the Members of the Executive Council
KAKATIYA UNIVERSITY
WARANGAL - TELANGANA
solicit your gracious presence at the
TWENTY THIRD CONVOCATION
on Monday, July 7, 2025 at 10:00 A.M.
at University Auditorium, K.U. Campus, Warangal
His Excellency Shri. Jishnu Dev Varma
Governor of Telangana and Chancellor, Kakatiya University
will preside
Dr. D. Srinivasa Reddy
Director,
Indian Institute of Chemical Technology
Hyderabad, India
will deliver the Convocation Address
His Excellency Shri. Jishnu Dev Varma
Dr. D. Srinivasa Reddy

కాన్వకేషన్‌కు కేయూ ముద్రించిన ఆహ్వాన పత్రం

మల్టీకలర్‌లో ఇన్విటేషన్లు

కాన్వకేషన్‌కు మల్టీ కలర్లలో ఇన్విటేషన్లను ముద్రించారు. జిల్లాలోని ప్రముఖులకు ఇప్పటికే ఇన్విటేషన్లను స్వయంగా వర్సిటీ ఉన్నతాధికారులు వెళ్లి అందజేసి కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. జిల్లా కలెక్టర్లు, సీపీతో పాటు ఇతర ప్రముఖ అధికారులు, ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు అందజేశారు. రాష్ట్ర గవర్నర్ వస్తుండడంతో జిల్లా అధికారులు రానున్నారు.

సర్వాంగ సుందరంగా వర్సిటీ క్యాంపస్

వర్సిటీ క్యాంపస్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. వర్సిటీ క్యాంపస్ మొదటి గేటు నుంచి రెండో గేటు వరకు రోడ్లుకు ఇరువైపుల కలర్ వేశారు. ముళ్ల పొదలను, చెట్లను శుభ్రం చేశారు. ఎవరి విభాగం ఎదుట వారు శుభ్రం చేసుకుని వర్సిటీని పరిశుభ్రంగా మార్చారు. కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ నేతృత్వంలో వర్సిటీలోని అన్ని విభాగాల వలంటీర్ల ఎప్పటికప్పుడూ వర్సిటీని పనులు చేపడుతున్నారు.

హాజరు కానున్న గవర్నర్ జిష్ణుదేశ్‌వర్మ

ప్రతిష్ఠాత్మకమైన కేయూ కాన్వకేషన్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ రానున్నారు. ఇప్పటికే అధికారికంగా రాకడ ఖరారయ్యింది. పోలీసులు గవర్నర్ రాకతో ఎక్కడికక్కడ పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు రోజుల పాటు క్యాంపస్‌లోకి ఉద్యోగులు, ఇతర ప్రముఖులు తప్ప బయటి వారెవ్వరూ రాకూడదని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే క్యాంపస్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జర్నలిస్టులకు సైతం ప్రత్యేక పాస్‌లు జారీ చేశారు. బయటి వ్యక్తులు, అనుమానాస్పదంగా ఎవరూ కన్పించినా పోలీసులు క్యాంపస్‌లోకి అనుమతించడం లేదని తెలుస్తోంది. గవర్నర్ జిష్ణుదేశ్ వర్మతో పాటు హైదరాబాద్‌లోని యన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ డైరెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి హాజరు కానున్నారు.

కేయూ ఆడిటోరియం వద్ద చదును

కాకతీయ యూనివర్సిటీ కాన్వకేషన్ నిర్వహించనున్న ఆడిటోరియం పరిసరాల ప్రాంతాలను చదును చేశారు. పార్కింగ్ కోసం ఆడిటోరియం వద్ద ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఆడిటోరియం వద్ద రంగు రంగుల టెంట్లు వేశారు. పరిపాలన భవనం ఎదుట నుంచి ఆడిటోరియం వద్దకు సీసీ రోడ్డుకు ఇరువైపుల ముళ్ల పొదలను తొలగించారు. క్యాంపస్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రోడ్లకు ఇరువైపుల ఉన్న చెట్లకు కూడా కలర్లు వేశారు. లైబ్రరీ వద్ద లైబ్రరీ ఇన్‌చార్జి రాధికారాణి ఆధ్వర్యంలో చెత్తా చెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. అలాగే అన్ని విభాగాల వద్ద ప్రొఫెసర్లు, విద్యార్థులు శ్రమదానం చేసి పరిశుభ్రం చేశారు.

విద్యార్థులకు పాస్‌ల జారీ

కాన్వకేషన్‌కు హాజరుకానున్న విద్యార్థులందరికీ ఇప్పటికే వర్సిటీ పరిపాలన అధికారులు పాస్‌లు జారీ చేశారు. క్యాంపస్‌లోని 8 విభాగాల్లో డాక్టరేట్, బంగారు పతకాలు సాధించిన వారందరికి పాస్‌లు అందచేశారు. కేయూ ఆడిటోరియంలో విద్యార్థులందరికి వరస క్రమంలో కూర్చునేందుకు ఏర్పాట్లు చేశారు. విభాగాల వారిగా అందరికి బంగారు పతకాలు, డాక్టరేట్‌లు అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. డాక్టరేట్ పొందనున్న అభ్యర్థులతో మరొకరిని అనుమతించనున్నారు.

అతిథుల స్టేజీ వద్ద మ్యాపింగ్

కేయూ అతిథుల కోసం స్టేజీని సిద్ధం చేశారు. మినెట్ టూ మినెట్ ప్రోగ్రాం రూపొందించి పకడ్బందీగా కాన్వకేషన్‌ను నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఆడిటోరియం వద్ద జిగేల్ అన్పించేలా విద్యుత్ లైట్లను ఏర్పాటు చేశారు. కరెంట్ పోతే ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేశారు.

రేపు కేయూలో 23వ స్నాతకోత్సవ సంబురాలు

- రానున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, ఐఐసీటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి
- కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ రామచంద్రం వెల్లడి

కేయూ క్యాంపస్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): కాకతీయ యూనివర్సిటీలోని ఆడిటోరియంలో ఈ నెల 7న 23వ స్నాతకోత్సవాన్ని నిర్వహిస్తామని వీసీ కర్నాటి ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రంలు వెల్లడించారు. శనివారం కేయూ సెనెట్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్‌తో కలిసి వివరాలను వెల్లడించారు. సోమవారం జరిగే కేయూ 23వ కాన్వకేషన్ సంబురాల్లో రాష్ట్ర గవర్నర్, కేయూ చాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ, హైదరాబాద్ ఐఐసీటీ డైరెక్టర్, శాంతిస్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత డాక్టర్ డి.శ్రీనివాసరెడ్డిలు హాజరు కానున్నట్లు తెలిపారు. వర్సిటీ ఆడిటోరియంలో సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్న కాన్వకేషన్ సంబురాల్లో ఆర్ట్స్, సోషల్ సైన్స్, సైన్స్, ఫార్మసీ, కామర్స్, ఇంజనీరింగ్, లా, ఎడ్యుకేషన్ విభాగాల్లో 564 మంది అభ్యర్థులకు పీహెచ్‌డీ డిగ్రీలు, అలాగే 387 మందికి బంగారు పతకాల ప్రదానోత్సవం జరుగుతుందని పేర్కొన్నారు. స్నాతకోత్సవంలో భాగంగా మొదట అకాడమిక్ సెనెట్ సమావేశం, గవర్నర్ జిష్ణుదేశ్‌వర్మ, వీసీ, రిజిస్ట్రార్‌లతో పాటు పాలక మండలి సభ్యులతో గ్రూపు ఫొటో ఉంటుందని చెప్పారు. ఆ తర్వాత సెనెట్ సభ్యులతో పొసేషన్(మార్చ్) జరుగుతుందని వివరించారు. బంగారు పతకాల ప్రదానోత్సవంతో పాటు పీహెచ్‌డీ పట్టాల బహుకరణ జరుగుతోందని చెప్పారు. మధ్యాహ్నం 1.15 గంటలకు స్నాతకోత్సవ కార్యక్రమం ముగుస్తోందన్నారు. ఆర్ట్స్ విభాగంలో 60 బంగారు పతకాలు, 56 పీహెచ్‌డీలు, సైన్స్ విభాగంలో 161 బంగారు పతకాలు, 96 పీహెచ్‌డీలు, ఫార్మసీ విభాగంలో 48 బంగారు పతకాలు, 21 పీహెచ్‌డీలు, కామర్స్ విభాగంలో 66 బంగారు పతకాలు, 49 పీహెచ్‌డీలు, సోషల్ సైన్స్ విభాగంలో 88 బంగారు పతకాలు, 133 పీహెచ్‌డీలు, ఎడ్యుకేషన్ విభాగంలో 25 బంగారు పతకాలు, 18 పీహెచ్‌డీలు, న్యాయశాస్త్ర విభాగంలో 72 బంగారు పతకాలు, 4 పీహెచ్‌డీలు, ఇంజనీరింగ్ విభాగంలో 44 బంగారు పతకాలు, 10 పీహెచ్‌డీలు సాధించిన అభ్యర్థులకు పట్టాల ప్రదానోత్సవం జరుగుతోందని వెల్లడించారు. స్నాతకోత్సవం విజయవంతం కోసం స్టీరింగ్ కమిటీ బాధ్యులు, సబ్ కమిటీ బాధ్యులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేయూ పీఆర్‌వో డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్, ఏఆర్‌లు డాక్టర్ కోలా శంకర్, ప్రెస్, మీడియా సమన్వయ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి, డాక్టర్ సంగాని మల్లేశ్వర్, వీసీ పేషీ సూపరింటెండెంట్ నర్మద, రాము బన్నుకర్, వై.బాబు తదితరులు పాల్గొన్నారు.



గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



ఐఐసీటీ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి

రెండోరోజూ కాన్వకేషన్ రిహార్సల్

కేయూ స్నాతకోత్సవం నిర్వహణలో భాగంగా కేయూ ఆడిటోరియంలో శనివారం రెండో రోజు వీసీ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రంల నేతృత్వంలో వేదికపై రిహార్సల్స్ ప్రాక్టీస్ చేశారు. స్టేజీపై సమన్వయ కమిటీ బాధ్యులైన ప్రొఫెసర్లతో సమన్వయం చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాలక మండలి సభ్యులు ప్రొఫెసర్ బి.సురేశ్‌లాల్, ప్రొఫెసర్ నిమ్మ సుదర్శన్, డాక్టర్ బొద్దిరెడ్డి రమారెడ్డి, ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య, ప్రొఫెసర్ మంచాల సదానందం, ప్రొఫెసర్ హన్మంతులతో పాటు ఇతర ప్రొఫెసర్లు కాన్వొకేషన్ ప్రొసీడింగ్స్‌లో యథాతథం, అకాడమిక్ సెనెట్, సభ్యుల మార్చ్‌పాస్ట్, డీన్ల పీహెచ్‌డీ అవార్డుల ప్రదానం, గోల్డ్‌మెడల్స్ రిహార్సల్స్ నిర్వహించారు. కార్యక్రమంలో కాన్వొకేషన్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి, ఏఆర్‌లు డాక్టర్ కోలా శంకర్, పంజాల శ్రీధర్‌లతో పాటు ఇతర విభాగాల ప్రొఫెసర్లు, విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఇంకుడు గుంతను పరిశీలిస్తున్న ఆర్డీవో

భూ భారతి దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి

బచ్చన్నపేట, జూలై 5 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేయాలని ఆర్డీవో గోపిరాం నాయక్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తుల పురోగతిని పరిశీలించారు. అనంతరం కార్యాలయం వద్ద ఇంకుడు గుంత నిర్మాణంను పరిశీలించారు. కార్యక్రమంలో డీటీ శంకర్, ఆర్ఐ మున్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటికొక ఇంకుడు గుంతను నిర్మించుకోవాలి



ఇంకుడు గుంతలను పరిశీలిస్తున్న ఏపీఎం సారయ్య

రఘునాథపల్లి, జూలై 5(ఆంధ్రజ్యోతి): ఇంటికొక ఇంకుడు గుంతను నిర్మించుకునేలా మహిళ సంఘాలు ప్రజల్ని చైతన్యపర్చాలని ఐకేపీ ఏపీఎం కె.సారయ్య సూచించారు. మండల కేంద్రంలోని నవభారతి మండల సమాఖ్య ఆవరణలో నిర్మించిన ఇంకుడు గుంతలను ఏపీఎం, సీసీలు శనివారం పరిశీలించారు. సారయ్య మాట్లాడుతూ గ్రామైక్య సంఘాల్లోని గ్రామ సంఘం కార్యాలయం వద్ద వీవోఏలు, మహిళ సంఘాల సభ్యులు సామూహికంగా ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. కార్యక్రమంలో ఐకేపి సీసీలు సూత్రపు సంపత్, రీనావతి, ఎల్లస్వామి, భాగ్యలక్ష్మి, సరోజన, ఉమ, జంపయ్య, ఎంఎస్ఏ శివారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ సహకార వారోత్సవం



మొక్కలు నాటుతున్న సిబ్బంది

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ సహకార వారోత్సవాల్లో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ సహకార కేంద్ర బ్యాంకు వద్ద శనివారం వేడుకలు నిర్వహించారు. బ్యాంకు మేనేజర్ మహబూబీ ఆధ్వర్యంలో ఘన్‌పూర్, జఫర్‌గడ్ వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్‌లు డి.నరేందర్ రెడ్డి, టి.కర్నాకర్ రావు బ్యాంకు ఆవరణలో మొక్కలు నాటారు. బీఎం మాట్లాడుతూ రైతులకు తక్కువ వడ్డీతో రుణాలు, డిపాజిట్ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ విశ్వనాథ్ సందీప్, పీఏసీఎస్ సీఈఓలు మగ్దుం అలీ, ఎ.భాస్కర్, బ్యాంకు సిబ్బంది స్వప్న, లావణ్య, వెంకట రమణ, అంజనేయులు, కె.అనిల్, ఎల్.రాజేష్, రాంప్రసాద్, రాజు, ఏకనాథం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు విద్యార్థుల ఎంపిక



ఎంపికైనవారితో ప్రిన్సిపాల్, పీఈటీలు

జనగామ కల్చరల్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు జనగామలోని సెయింట్ మేరీస్ విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 28న ధర్మకంచ మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబరిచారు. లాంగ్‌జంప్‌లో పి.మనోజ్, ఎ.కౌశిక్, రన్నింగ్‌లో పి.నిఖిల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జైమోన్ థామస్ శనివారం తెలిపారు. కాగా, 6న హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు గుణవర్ధన్, నరసింహ, రాజు, హేమలతను అభినందించారు.

నిధులు లేక నీరసం



●చేతులెత్తేసిన ప్రత్యేక పాలనాధికారులు ● పల్లెల్లో పడకేసిన అభివృద్ధి

రఘునాథపల్లి, జూలై 5(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేక, నిధులు మంజూరు కాక అభివృద్ధి పడకేసింది. ఎక్కడి పనులు ఉండడంతో గ్రామీణులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీల పాలక వర్గాల పదవీ కాలం ముగిసి 17నెలలు గడిచిపోయింది. ప్రభుత్వం మాత్రం పంచాయతీ ఎన్నికల నిర్వహణను దాటవేస్తూ వస్తోంది. గత సంవత్సరం ఫిబ్రవరి 2తో పంచాయతీ పాలక వర్గాల పదవీ కాలం ముగిసింది. అప్పటి నుంచి అధికారుల ప్రత్యేక పాలనలో కాలం వెళ్లదీస్తుండడంతో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు.

ఇప్పటికే ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోవడంతో కనీస అవసరాలను కూడా తీర్చలేని పరిస్థితులు నెలకొన్నాయి. సొంత డబ్బులు ఖర్చు చేయలేక, నిధులు రాక కార్యదర్శులు సమస్యలను పరిష్కరించడానికి నానా తంటాలు పడుతున్నారు. వానా కాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉంది. దీనికి పారిశుధ్య నిర్వహణ కీలకం, పంచాయతీల్లో నిధుల కొరత ఉండడంతో పనులు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. పాలకవర్గాలు ఉన్న సమయంలో నిధులు రావడం ఆలస్యమైనా సర్పంచ్‌లు సొంత డబ్బులతో పనులు చేయించి, నిధులు వచ్చాక తీసుకునేవారు. ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయింది.

నిధులు నిలిచిపోయాయి : ఎం.భాస్కర్, మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు



గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధులు ఏడాదిన్నర నుంచి నిలిచిపోయాయి. దీంతో గ్రామాల్లో పనులను చేపట్టడం ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికే మా జేబుల నుంచి డబ్బులను చెత్తను సేకరించేందుకు ట్రాక్టర్‌లో డీజిల్ పోయడానికి, వీధి దీపాల ఏర్పాటుతోపాటు తాగు నీటి సమస్య తలెత్తకుండా చూస్తున్నాం. పంచాయతీ భారాన్ని మోయలేక పోతున్నాం.

బూత్ లెవల్ ఆఫీసర్లకు అవగాహన సదస్సులు



కొడకండ్లలో మాట్లాడుతున్న చంద్రమోహన్



శిబిరంలో మాట్లాడుతున్న ఆర్డీవో వెంకన్న

కొడకండ్ల జూలై 5 (ఆంధ్రజ్యోతి) : మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో బూత్ లెవల్ ఆఫీసర్లకు శనివారం ఎంఆర్వో చంద్రమోహన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల దృష్ట్యా బూత్ లెవల్ ఆఫీసర్లకు ఎన్నికల సమయంలో విధి విధానాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సుధాకర్, పసునూరి ఉమేశ్, మండలంలోని బూత్‌లెవల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

● దేవరుప్పుల (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో మండలంలోని గ్రామాల బూత్ లెవల్ అధికారులకు శనివారం దేవరుప్పుల మండల పరిషత్తు కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్స్ ఆర్.క్రాంతి కుమార్, జి.ప్రణయ్‌లు నిబంధనలు, బాధ్యతలు, విధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆడేపు అండాలు, డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్, ఆర్ఐ రాజు, బీఎల్ఓ సూపర్‌వైజర్లు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

● చిలుపూర్ (ఆంధ్రజ్యోతి) : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితాకు సంబంధించిన మార్పులు, చేర్పులను సమగ్రంగా నిర్వహించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న నాయక్ స్పష్టం చేశారు. శనివారం చిలుపూర్ జడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బీఎల్వోల శిక్షణ శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్డీవో మాట్లాడుతూ ఓటరు నమోదుతోపాటు, ఓటుహక్కు వినియోగం, దాని ప్రాధాన్యత వంటి అంశాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, డీటీ సదానందం, సీనియర్ అసిస్టెంట్ కలువల శ్రీనివాస్, ఎమ్మార్ఐ వంశీ, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



భిక్షపతి(ఫైల్)

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జిట్టెగూడెం జీపీపరిధిలోని నారాయణలొద్ది తండాకు చెందిన వ్యక్తి శుక్రవారం రాత్రి మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం. ఈనెల 2న జిట్టెగూడెంకు చెందిన లావుడ్య కుమార్ (34), లకావత్ భిక్షపతి (72)లు బైక్‌పై ఘన్‌పూర్‌కు వచ్చి పనులు ముగించుకొని తిరుగు ప్రయాణమయ్యారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై మోడల్‌కాలనీ ఎదురుగా వీరి బైక్‌ను వెనక నుంచి గుర్తు తెలియని మరో బైక్ ఢీ కొట్టడంతో ఇద్దరూ కిందపడ్డారు. అదే సమయంలో వెనకాల వచ్చిన బస్సు వారి మీదుగా వెళ్లడంతో కుమార్ అక్కడికక్కడే మృతి చెందగా, భిక్షపతి వరంగల్ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న భిక్షపతికి భార్య గతంలోనే చనిపోగా, ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జి.వేణు తెలిపారు.

రాజ్యాంగం రద్దుకు కుట్రలు



సమావేశంలో మాట్లాడుతున్న శేఖర్

జనగామ రూరల్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు కుట్రలు చేస్తున్నాయని కుల వివక్ష పోరాట సమితి (కేవీపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్ ఆరోపించారు. ప్రజాసంఘాల కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు తూటి దేవదానం అధ్యక్షతన శనివారం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా శేఖర్ పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగలో సోషలిజం, సెక్యులరిజం పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ నేత దత్తాత్రేయ వ్యాఖ్యానించడం దేశ ప్రజలను అవమానించినట్టే అన్నారు. 9న నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో పల్లెర్ల లలిత, మబ్బు ఉప్పలయ్య, గండం యాదగిరి, కాకర్ల బాబు, ఎండీ హతీయా సుల్తానా, మచ్చ సంధ్య, కొమ్ము శిరీష, పికిలి భాగ్య పాల్గొన్నారు.

నేడు ఏకాదశి ప్రత్యేక పూజలు

జనగామ కల్చరల్, జూలై 5(ఆంధ్రజ్యోతి): తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు జనగామలోని బాణాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ప్రధానార్చకులు కృష్ణమాచార్య శనివారం తెలిపారు. ఆదివారం అభిషేకం, చందనోత్సవం, వేద పారాయణం, సహస్ర నామార్చన, కల్యాణోత్సవం కార్యక్రమాలు ఉంటాయన్నారు.

ట్రిపుల్ ఐటీకి 15 మంది ఎంపిక

కొడకండ్ల జూలై5 (ఆంధ్రజ్యోతి) : మండలం నుంచి ట్రిపుల్ ఐటీకి 15 మంది ఎంపికైనట్లు ఎంఈవో గ్రేస్ కేజియారాణి తెలిపారు. మండలకేంద్రంలోని టీజీఆర్ఎస్ బాలికల గురుకుల పాఠశాల నుంచి పి.మోక్షజ్ఞ, పి.వైష్ణవి, ఎ.ఇందు, ఎ.కృతిక, జె.శ్రీజ, జి.హారిక, బి.నాగవైష్ణవి, వందనగీతం, మోడల్‌స్కూల్ నుంచి స్పందన, సాయికీర్తి, జస్వంత్, నర్సింహ, నవీన్, జడ్పీహెచ్ఎస్ కొడకండ్ల నుంచి గులాం సాధిక్, జడ్పీహెచ్ఎస్ ఏడునూతుల నుంచి శ్రీజర్ రెడ్డి సాధించారని వివరించారు.



ఆందోళన చేస్తున్న స్థానికులు

అక్రమ నిర్మాణం కూల్చాలని ఆందోళన

బచ్చన్నపేట, జూలై 5 (ఆంధ్రజ్యోతి): బచ్చన్నపేట మాజీ సర్పంచ్ గంధమాల ఇస్తారి అక్రమంగా నిర్మించిన కట్టడాన్ని అధికారులు కూల్చేయాలంటూ స్థానికులు ఆందోళన చేపట్టారు. గంధమాల నరేందర్, పూర్ణచందర్, కిష్టయ్య, భాస్కర్ తదితరులు మాట్లాడుతూ గంధమాల వంశీకులకు సంబంధించి మెయిన్ రోడ్డు నుంచి కాలనీకి వెళ్లే ఖాళీ స్థలంలో అడ్డంగా జీపీ పర్మిషన్ లేకుండా ఇంటి నిర్మాణాన్ని ఇస్తారి చేపట్టారని తెలిపారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కాగా ఇప్పటికే గ్రీవెన్స్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంపీడీవో శనివారం విచారణ జరిపారు. రెండు వర్గాలకు చెందిన వారు తమ వద్దనున్న ఆధారాలతో లిఖితపూర్వకంగా ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జంపయ్య, భిక్షపతి, శ్రీనివాస్, మహేష్, చందు, నరేష్, మల్లేశం, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

చిలుపూర్, జూలై 5(ఆంధ్రజ్యోతి): రాజవరం సమీపంలో ఉన్న కేజీబీవీలో, కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేయడంలో భాగంగా, అసిస్టెంట్ కుక్ (సహాయ వంట మనిషి) పోస్టుకు 7న అర్హులైన మహిళలు దరఖాస్తులు చేసుకోవాలని ప్రత్యేక అధికారి ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్హత 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, వేతనం రూ.9,750 చెల్లించడం జరుగుతుందని, పూర్తి వివరాలకు 96767 71479 ఫోన్‌నంబర్లో సంప్రదించాలని కోరారు.

నైట్ వాచ్‌ఉమెన్ పోస్టుకు..

లింగాలఘణపురం(ఆంధ్రజ్యోతి): బండ్లగూడెం కేజీబీవీలో ఖాళీగా ఉన్న నైట్ వాచ్ ఉమెన్ పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ శనివారం ప్రకటనలో తెలిపారు. టెన్త్ ఉత్తీర్ణులై మండలానికి చెందిన మహిళలు మాత్రమే అర్హులని తెలిపారు. 7న సాయంత్రంలోగా పాఠశాలలో దరఖాస్తులను అందజేయాలని సూచించారు. వివరాలకు 81799 85886, 62817 93098 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

గ్రంథాలయానికి కొత్త భవనం నిర్మించాలి



మాట్లాడుతున్న సభ్యులు

జనగామ రూరల్, జూలై 5(ఆంధ్రజ్యోతి): జనగామ జిల్లా కేంద్రంలో నూతన గ్రంథాలయ భవనాన్నినిర్మించాలని అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్‌రాజ్ ప్రభుత్వాన్ని కోరారు. టీం సభ్యులు పాత గ్రంథాలయ ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ జనగామలో తహసీల్దార్ కార్యాలయం సమీపంలో 1952లో గ్రంథాలయంను నిర్మించడం జరిగిందన్నారు. ప్రస్తుతం పాత గ్రంథాలయం కూలిపోవడంతో కొత్త భవనాన్ని నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో ఇల్లందుల ప్రవీణ్ కుమార్, పండుగ నరేశ్ పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ విడుదల చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు, విద్యార్థులు

జనగామ రూరల్, జూలై 5(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొమ్మిశెట్టి ఆర్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు జనగామలోని నెహ్రూపార్కు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఆర్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ కళాశాల యాజమాన్యం విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురిచేస్తోందని, బలవంతంగా పెండింగ్ ఫీజులను వసూల్ చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ 7 కలెక్టరేట్ ఎదుట దర్నా చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో స్నేహ, హసీనా, దీపిక, పూజ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వేయరూ..

దేవరుప్పుల, జూలై 5 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డిగూడెంలోని ఎమ్మార్సీ భవనం నుంచి దేవరుప్పుల సబ్‌స్టేషన్ వరకు ఉన్న లింకు రోడ్డుపై పిచ్చిచెట్లు ఏపుగా పెరిగాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దేవరుప్పుల నుంచి కామారెడ్డిగూడెంకు వెళ్లాలంటే ఇదే దగ్గరి దరని వాపోతున్నారు. పిచ్చి చెట్లు తొలగించి, రోడ్డు వేయాలని స్థానికులు కోరుతున్నారు. ఎమ్మెల్యే చొరవ చూపి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.



ప్రజల ప్రాణాలపై పట్టింపు లేదు: పల్లా

జనగామ రూరల్, జూలై 5(ఆంధ్రజ్యోతి): జనగామ మండలం గానుగుపహాడ్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని అసెంబ్లీలో పలుమార్లు సమస్యను లేవనెత్తినా ప్రభుత్వంలో మార్పు రాలేదని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రభుత్వం అందాల పోటీలకు వందల కోట్లు ఖర్చు పెడుతుందికానీ, బ్రిడ్జి నిర్మాణ పనులకు మాత్రం లక్షల రూపాయలు దొరకడం లేదా అంటూ ప్రశ్నించారు. కాంట్రాక్టరుకు చెల్లించాల్సిన బిల్లు పెండింగ్‌లో ఉండడంతో పనులు ఆగిపోయాయన్నారు. అసంపూర్తిగా బ్రిడ్జి ఉండడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. శుక్రవారం రాత్రి మహారాష్ట్రకు చెందిన యువకులు గూగుల్ మ్యాప్ ద్వారా కారులో ప్రయాణిస్తూ ప్రమాదానికి గురవడం బాధాకరమన్నారు. నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు.



కల్యాణం జరిపిస్తున్న పూజారులు

ఘనంగా వేంకన్న వార కల్యాణం

చిలుపూర్, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : చిలుపూర్ గుట్ట బుగులు వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి వార కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. శనివారం ఆలయ ఆవరణలో చేపట్టిన కల్యాణ మహోత్సవంలో దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఈవో భాగం లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు. ధర్మకర్తలతో కలిసి ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలు సమర్పించారు. వేడుకలకు హాజరైన భక్తులకు పూజారులు రవీందర్ శర్మ, రంగాచార్యులు ఆశీర్వచనం అందించారు. కడిపికొండకు చెందిన నర్రా విజయలక్ష్మి -సురేందర్, సరిత -శ్రీనివాస్, కృష్ణవేణి -మల్లయ్య దంపతులు అన్నదానం చేశారు.

వాసవి కన్యకాపరమేశ్వరి ఉత్సవాలు



ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): శివునిపల్లిలోని కేఆర్ గార్డెన్‌లో వాసవి కన్యకాపరమేశ్వరి ఉత్సవాలను పీఠాధిపతి పుల్లూరి అనిల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి చక్రస్నానం పూజ, కోటి గోత్రనామాల ఉచ్చరణ, అమ్మవారికి ఒడిబియ్యం సమర్పణ ఆకట్టుకుంది. పీఠాధిపతి అనిల్ మాట్లాడుతూ మూడేళ్ల తర్వాత ఉత్సవాలను ఆరు రోజులుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు గన్ను నర్సింహులు, ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు ఆకుల రవీందర్, జొన్నల రాజేశ్వర్ రావు, పార్శి రంగన్న, పాలకుర్తి సోమశేఖర్, శ్రీనివాస్, సరాబు అంజనేయులు, శివకుమార్, రమేష్, గోలి రాజశేఖర్ పాల్గొన్నారు.

పోలీసులకు బారికేడ్ల అందజేత



బారీకేడ్లను బహూకరిస్తున్న అశోక్

చిలుపూర్, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా సెయింట్ ఆంటోని హైస్కూల్ యాజమాన్యం బారీరికేడ్లను అందించడం అభినందనీయమని ఎస్సై సిరిపురం నవీన్ కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం వంగాలపల్లి -కరుణాపురం చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వేల్పుల అశోక్ రూ.20వేల విలువైన నాలుగు బారికేడ్లను ఎస్సైకి అప్పగించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్య సుధాకర్‌నాయక్, మాజీ ఎంపీటీసీ సిక రవి, ఆమంచ రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

రఘునాథపల్లి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జాతీయ, రాష్ట్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పొదల నాగరాజు కార్మికులకు పిలుపునిచ్చారు. అశ్వరావుపల్లిలో శనివారం దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు యాదలక్ష్మి, కుర్ర మాధవి, పొన్నగంటి అనిత, పంచాయతీ కార్మికులు రామచంద్రు, రామల్లయ్య, రాజశేఖర్, ఆటో యూనియన్ నాయకులు తూరుకొండ అశోక్, నవీన్, కృష్ణ, జూలూరి వేణు పాల్గొన్నారు.

పట్టణంలో ఎక్కడి సమస్యలు అక్కడే

జనగామ రూరల్, జూలై 5(ఆంధ్రజ్యోతి): జనగామలో ఎక్కడి సమస్యలు అక్కడే నిలిచిపోయాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గోపి అన్నారు. శనివారం జనగామలోని మూడో వార్డులో ప్రజాసమస్యలపై పార్టీ ఆధ్వర్యంలో సర్వే యాత్ర చేపట్టారు. గోపి మాట్లాడుతూ బాలాజీనగర్, జ్యోతి నగర్‌లో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారిందన్నారు. దోమలు, కోతుల తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ 11న మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గాడి శివ, గుండు శ్రీనివాస్, నర్సయ్య, మంగళంపల్లి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...
దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !
పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.
సంప్రదించగలరు : జనగామ
Jangaon ACO - 9985425870,
Jangaon - 1 SR - 9963609296
St. Ghanpur - SR - 8247285199
ACM - 9985411664